KANCHARLA
మనసులో మాట

# అమరావతి

| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| --- | --- | --- |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

బుధవారం 15 జూలై 2026 పేజీలు 16




# పల్నాడు చరిత్రలోనే సువర్ణ అధ్యాయం

- ఆధునిక దేవాలయం మెడికల్ కళాశాల
- పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ కి 100 ఎంబిబిఎస్ సీట్లు కేటాయింపు పట్ల హర్షం
- రాష్ట్రంలో అతి పెద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాల పిడుగురాళ్లదే
- పల్నాడు ప్రాంతంపై సీఎం చంద్రబాబు కు ఉన్న అభిమానానికి నిదర్శనం
- త్వరలో పిడుగురాళ్ల మెడికల్ కళాశాలలో సీఎం చంద్రబాబు పర్యటన
- మూడు దశాబ్దాలు ఆదరించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది
- వ్యక్తిగత నిధులతో 4.50 లక్షల పేపర్ మెడికల్ కవర్ల పంపిణీ

**దాచేపల్లి , జూలై 14: (మనసులో మాట )**

పల్నాడు చరిత్రలోనే ఈరోజు సువర్ణ అధ్యాయాలతో లిఖించవలసిన రోజని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివా సరావు అన్నారు. మంగళవారం సాయంత్రం పిడుగురాళ్ల మెడికల్ కళాశాలలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన నరసరావుపేట ఎంపీ కృష్ణదేవ రాయలతో కలసి పాల్గొన్నారు. మొట్టమొదటిసారి 1994లో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు పరిస్థితులు వేరే విధంగా ఉండే వన్నారు. పల్నాడు అభివృద్ధికి నోచుకోక కక్షల కార్పన్యాలతో రగిలిపోతూ ఉండేదన్నారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఫ్యాక్షనిజాన్ని రూపుమాపాలని అప్పుడే నిర్ణయించుకున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో, లేదా ఘర్షణల లో గాయపడిన వ్యక్తులను వైద్యం కోసం తీసుకువెళ్లాలంటే దూరంగా ఉన్న గుంటూరు లేదా నరసరావుపేట తరలించవలసి వచ్చేదన్నారు. ఈ లోపు ఎంతో

..మిగతా6లో



11

## నీటివనరులసద్వినియోగంతోనేనియోజకవర్గ అభివృద్ధి ముడిపడి ఉంది : ప్రత్తిపాటి

- ప్రధాన వాగుల ఆధునికీకరణ, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, చెక్ డ్యాముల నిర్మాణంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- వాగుల అభివృద్ధి, సాగు..తాగునీటి అవసరాల నిమిత్తం రూ.5కోట్ల ప్రత్యేక నిధులు అందిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.
- ప్రధాన పంట కాలువలపై డ్రాపుల నిర్మాణం.. షట్టర్ల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సాయం అందజేతకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల అంగీకరించారు.
- కొండవీడు పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా, నీటి అవసరాలు తీర్చేలా కొండలమధ్య నక్కవాగుపై నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరయ్యేలా చూస్తానని మంత్రి పెమ్మసాని భరోసా ఇచ్చారు.





8


## గురుకుల పాఠశాల అధ్యాపకుల నిరాహార దీక్ష

## పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి




- ఈనెల 16న కనిగిరి...
- 17న ఒంగోలులో పొగాకు రైతు దీక్ష
- వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వెల్లడి

8



9


## సింగరాయకొండ లో రైలు కింద పడి నలుగురు సూసైడ్


# కారంపూడి గ్రామ కార్యదర్శి సస్పెన్షన్ పై అనుమానాలు...

**కారంపూడి, జులై 14, ( పల్నాడు జిల్లా ) మనసులో మాట :**

పల్నాడు జిల్లా కారంపూడి మండలం కారంపూడి గ్రామానికి చెందిన గ్రామ కార్యదర్శి కశిన్య నాయక్ ను జిల్లా ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేయటంపై గ్రామ ప్రజలు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అవినీతి కార్యకలాపాలపై సస్పెన్షన్ చేస్తే అది వేరుగా ఉంటుందని, ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేసే కార్యక్రమంలో కారంపూడి కార్యదర్శి అశ్రద్ధ వహించారని ఇతను పై చర్యలు తీసుకున్నట్లుగా పల్నాడు జిల్లా డిఆర్ఓ తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈనెల 11, 12 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ, డిజిటలైజేషన్ వేగవంతం చేయాలని పలనాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల టెలికాన్ఫరెన్స్లో మౌఖిక ఆదేశాలను జారీ చేశారని అధికారులు తెలియజేస్తున్నారు. అయితే ఏ ఈ ఆర్ ఓ మరియు కారంపూడి మండల రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వర్లు నాయక్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా గ్రామ కార్యదర్శి కసిన్యా నాయక్ పై చర్యలు తీసుకున్నట్లుగా డిఆర్ఓ ఉత్తర్వులలో పేర్కొన్నారు. అంతేకాకుండా కార్యదర్శి చేయవలసిన పనిని మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషల్యా తన మొబైల్ ఫోన్ ద్వారా ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేశారని,తన విధులలో నిర్లక్ష్యం వహించాడనియు, 11 12 తేదీలలో బిఎల్ఓ ల సమావేశానికి గైరాజరయ్యాడని, కారంపూడి ఏ ఈ ఆర్ వో మరియు తాసిల్దార్ సదరు గ్రామ కార్యదర్శి పై వ్రాత పూర్వకమైన ఫిర్యాదును డిఆర్ఓ కి ఇవ్వటం వలన చర్యలు తీసుకున్నట్లుగా జిల్లా ఆఫీసరు తెలియజేస్తున్నారు. అయితే కారంపూడి ఏఈఆర్ఓ మరియు తాసిల్దారు ఏమి విచారణ చేయకుండా తనకు తోచినట్లుగా తను ఫిర్యాదు చేయడంలో ఔన్నత్యం ఏమిటని గ్రామ ప్రజలకు ప్రశ్నిస్తున్నారు?. ఇక్కడ ఏ ఈ ఆర్ ఓ మరియు తాసిల్దార్ అసలు విషయం మర్చిపోయి, ఎవరి ప్రోత్భలంతోనో ఈ ఫిర్యాదు చేసినట్లుగా కనిపిస్తుందని విమర్శిస్తున్నారు. పల్నాడు జిల్లా డిఆర్ఓ మాచర్ల నియోజకవర్గం లో మొత్తం 24 మంది బిఎల్వోలు ఓటర్ల జాబితా సవరణ, డిజిటలైజేషన్ కార్యక్రమంలో తమ విధులను సరిగా నిర్వర్తించడం లేదని షో కాజ్ నోటీసులను ఇవ్వడం జరిగినది. ఈ 24 మందిలో కారంపూడి గ్రామ కార్యదర్శి కసిన్యా నాయక్ కూడా ఉన్నారు. ఈ నోటీసును సీరియస్ గా తీసుకున్న గ్రామ కార్యదర్శి తనకు అసిస్టెంట్ గా ఉన్న తన భార్య శేషల్యాతో కలిసి ఈనెల 10వ తారీఖు నాటికి తనకు కేటాయించిన బూత్ నెంబర్ 289లో ఓటర్ల జాబితా సవరణ, డిజిటలైజేషన్ కారంపూడి మండలంలో మొట్టమొదటిసారిగా 100% పూర్తి చేసిన వారిలో మూడో వ్యక్తిగా కసిన్యా నాయక్ ఉండటాన్ని కూడా గమనించకుండా కారంపూడి మండల తాసిల్దార్ ఇలా రిపోర్ట్ ఇవ్వడం అక్రమ పద్ధతి ద్వారా ఈ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తుందని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈనెల 11వ తారీకు బిఎల్ఓ ల సమావేశానికి గ్రామ కార్యదర్శి గైర్హాజర్ కావటం కాదని, సర్ కార్యక్రమంలో తాను 100% డిజిటలైజేషన్ చేశానని, ఈనెల 11 వ తారీకు రెండవ శనివారం మెగా న్యాయ అదాలత్ ఉన్నందున అధికారికంగా, ఈ అదాలత్ కార్యక్రమానికి హాజరైనట్లుగా కార్యదర్శి కసిన్య నాయక్ చెప్పున్నట్లుగా తెలియ వచ్చింది. అసలు నిజానిజాలు తెలుసుకోకుండా గ్రామపంచాయతీ సర్పంచ్ తన షెడ్ ను పడేపించాడనే కోపంతో, ఈ గ్రామ కార్యదర్శి పై కక్ష పెంచుకున్న ఒక వ్యక్తి చూపించిన తప్పుడు సాక్షాలను ఆధారాలు చేసుకొని మండల రెవెన్యూ అధికారి ఇతనిపై చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ డి ఆర్ వో కు ఫిర్యాదు చేయటం పై పలు విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈనెల 12వ తారీకు ఆదివారం సాయంత్రం వరకు కూడా రెవెన్యూ సిబ్బంది తమ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం 100% పూర్తి చేయని రెవెన్యూ సిబ్బందిని వదిలివేసి, తన పని తను చేసుకున్న పంచాయతీ రాజ్ సిబ్బందిపై ఈ విధమైన చర్యల కొరకు ఫిర్యాదు చేయటం ఏమిటని మండల ప్రజలు మండలాధికారిని సూటిగా ప్రశ్నిస్తున్నారు. బి ఎల్ వోలు సమావేశానికి ఎందుకు గైరాజరయ్యారని కనీసం సదరు కార్యదర్శి వివరణ తీసుకొనకుండా జిల్లా అధికారులు అతనిపై చర్యలు తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరిగినా సదరు గ్రాము కార్యదర్శిని విధుల నుండి తప్పించవలసిన అధికారులకు ఎటువంటి ఉత్తర్వులు రాకపోవటం ఇక్కడ విశేషం.









## దాచేపల్లి రూరల్ పరిధిలో 41 పోలింగ్ స్టేషన్ లు : తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్

**దాచేపల్లి, జులై 14 :( మనసులో మాట )**

దాచేపల్లి (రూరల్) పరిధిలో మొత్తం 41 పోలింగ్ స్టేషన్ లను గుర్తించినట్లు దాచేపల్లి తహసిల్దార్ జి. శ్రీనివాస్ యాదవ్ మంగళవారం తెలిపారు. మొత్తం 34711 ఓటర్లను గుర్తించగా వారిలో 34711 మందికి అంటే అందరికీ EFs పంచామన్నారు. వీటిలో 31882 ఓట్లను డిజిటలైజ్ చేశామన్నారు. 1174 మంది చనిపోయినట్లు గుర్తించామన్నారు. వీరిలో 1007 మంది మైగ్రేషన్ వెళ్లినట్లు చెప్పారు డబల్ ఓట్లు 353 మంది, అబ్సెంట్ 279 మంది, ఇతరులు:1 గా గుర్తించామన్నారు. మొత్తం 2814 ఓట్లను క్లియర్ చేయాల్సి ఉందన్నారు. కాగా 2002నాటి ఓటర్ల లింక్ చూపని వాళ్ళు 1603 మంది ఉన్నట్లు తహసిల్దార్ వివరించారు.

## ముద్రగడ మృతి పట్ల ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ సంతాపం

**వినుకొండ--జులై 14., (మనసులో మాట)**

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తుది శ్వాస విడిచారనే వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. 1978లో తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజా జీవితంలో విశిష్ట సేవలందించిన ముద్రగడ పద్మనాభం నాలుగు పర్యాయాలు శాసనసభకు, ఒకసారి కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.





# విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీలు: రూ. 3.88 లక్షల జరిమానా

**యడ్లపాడుజులై 14 మనసులో మాట**

యడ్లపాడుసెక్షన్ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ మరియు ఆపరేషన్ అధికారులు సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. 32 బృందాలుగా ఏర్పడిన అధికారులు మొత్తం 1479 విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. ఇందులో మీటర్లు లేకుండా డైరెక్టుగా కరెంటు వాడటం, విద్యుత్ చౌర్యం, అక్రమ వినియోగం, మరియు అనుమతించిన దానికంటే అదనపు లోడు వాడుతున్న కేసులను గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి మొత్తం రూ. 3.88 లక్షల అపరాధ రుసుము విధించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సి.హెచ్. వెంకటేశ్వరరావు, వై. ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు.

మీటర్ల సీల్స్ ధ్వంసం చేసినా, విద్యుత్ చౌర్యానికి పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు (అరెస్ట్ లేదా ఆస్తుల జప్తు) తప్పవని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా విద్యుత్ చౌర్యంపై సమాచారం ఇవ్వదలిస్తే 9440812263, 9440812360నంబర్లకు కాల్ లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు స్పష్టం చేశారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రేపల్లె జులై 14 మనసులోమాట**

వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లె మండలంలోని బేతపూడి మరియు గుడ్డికాయలంక గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం వ్యవసాయశాఖాధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుత వ్యవసాయ పరిస్థితి ఇఎల్ ఎన్ ఐ ఎన్ ఓ , శాస్త్రీయ సాగు పద్ధతులు, ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ (ఏ పి ఎఫ్ ఆర్. ) ప్రాముఖ్యత, నమోదు విధానం, నూతన ఎరువుల విధానం మరియు ఏ పి ఎ ఐ ఏం ఎస్ 2.0 యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (. పీఎం ఎఫ్ బి వై) ద్వారా వరి పంటకు ఎకరానికి సుమారు రూ.800 ప్రీమియంతో రూ.40,000 వరకు బీమా రక్షణ లభిస్తుందని వివరించారు.అలాగే సాయిల్ హెల్త్ కార్డులు, సి సి ఆర్ సి కార్డులు మరియు ఇతర వ్యవసాయ శాఖ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సుమంత్, పావని, గ్రామ వ్యవసాయ సహాయకులు శివకృష్ణ, కొండలు, వీఆర్వోలు మరియు రైతులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే జీవి జోక్యంతో అయిన పాలెం గ్రామంలో చౌక బియ్యం పంపిణీ

- **గరికపాడు గుమనంపాడు, రేమిడిచర్ల గ్రామాల చౌక డిపోల నుండి నిల్వలు తరలింపు**
- **అయ్యన్నపాలెం ఆన్లైన్లో బియ్యం నిలువలు**
- **క్షేత్రస్థాయిలో ఖాళీ గదులు**

**వినుకొండ -జూలై 14,, (మనసులో మాట )**

బొల్లాపల్లి మండలం లోని పాలెం గ్రామంలో గత మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీ జరగటం లేదంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సోమవారం రాత్రి శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు జోకింగ్ చేసుకొని అయ్యన్నపాలెం గ్రామంలో తక్షణమే బియ్యం పంపిణీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఆయన ఆదేశాల మేరకు మంగళవారం అయ్యన్న పాలెం గ్రామంలోని చౌక దుకాణానికి వాహనంలో పెద్ద సంఖ్యలు బియ్యం మూటలు తీసుకొచ్చి పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు దీంతో గ్రామానికి చెందిన లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు ఇదిలా ఉండగా గత మూడు నెలలుగా గ్రామంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ జరగలేదు స్థానికులు ఆందోళన మీదకు మంగళవారం మండలంలోని గరికపాడు గుమ్మనంపాడు రేమిడిచర్ల గ్రామాల చౌక డిపోల నుండి బియ్యం నిల్వలను తీసుకువచ్చి అయిన పాలెం గ్రామంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు మూడు నెలలుగా పంపిణీ కానీ ఆయన పాలెం చౌక డిపో నిల్వలు ఏమయ్యాయి అనేది ప్రశ్నగా మారింది. లబ్ధిదారులకు పంపిణీ కానందున సదరు స్టాక్ రిజిస్టర్ లో నిలువలు ఉన్నట్లుగా ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది మరి క్షేత్ర పరిశీలనలో బియ్యం నిల్వలు లేవు మరి సదరు బియ్యం నిలువలు ఏమైనట్లు అనేది ప్రశ్న గా మారింది. కాగా మంగళవారం నాడు పంపిణీ చేసిన బియ్యం మూటలు మండలంలోని గరికపాడు గుమ్మంపాడు లేమడిచర్ల గ్రామాల నుండి ఇక్కడికి తరలించినట్లు తెలుస్తుంది వాటిని ఇక్కడి లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లయితే మరి ఆ మూడు గ్రామాల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ సంగతి ఎలా చేస్తారు అనేది మరో ప్రశ్నగా మారింది మొత్తం మీద మండలంలో చౌక డిపోల బియ్యం పంపిణీ కార్యక్రమం గూడుపుఠాణిగా మారినట్లు కోచరిస్తుంది ఆచరణలో లబ్ధిదారులకు గుప్పెడు బియ్యపు గింజలు పంపిణీ కావు, పంపిణీ కానీ బియ్యం రేషన్ షాపులో నిల్వలు ఉన్నట్లు యంత్ర పరికరాలలో గోచరిస్తూ ఉంటుంది, కానీ ఆచరణలు మాత్రం షాపులో ఒక గింజ కూడా కనిపించదు. ఇలాంటి విచిత్ర ధోరణి బొల్లాపల్లి మండలంలో దాదాపుగా కనిపిస్తుంది దీనిని బట్టి బొల్లాపల్లి మండలంలో ఈఎం మాఫియా చాప కింద నీరుల జోరుగానే సాగుతుందని అర్థమవుతుంది అయితే సాధారణంగా రేషన్ షాపు డీలర్లు ఇలాంటి అవినీతికి పాల్పడడం సహజం కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా బియ్యం తరలింపులో అధికారులే అగ్రస్థానముగా చేతివాట ప్రదర్శిస్తున్నారు అని స్పష్టమవుతుంది ఇదంతా ప్రజాప్రతినిధులకు తెలిసి జరుగుతుందా లేదా అనేది ఆలోచించాల్సిందే. గరికపాడు, గుమ్మనంపాడు,రేమిడిచర్ల గ్రామ చౌక డిపోల బియ్యం అయ్యన్నపాలెం గ్రామానికి తరలించడంతో పై మూడు గ్రామాలకు బియ్యం పంపిణీ ఉంటుందా లేదా అనేది ఆ గ్రామ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనిపై ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది

# మంత్రిఎస్ సవితాను కలసి న ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ ప్రతినిధి వర్గం

**చిలకలూరిపేట జులై 14 మనసులో మాట**



గరిటపల్లి మహేంద్ర హత్య కేసు విషయంలో న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ ప్రతినిధి వర్గం బిసి శాఖ మాత్యులు సవిత ను క్యాంప్ కార్యాలయంలో స్వయంగా కలిసి బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. మంత్రిసవితా స్పందిస్తూ బాధిత కుటుంబానికి టిట్ కో ఇల్లు ఇవ్వాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తో మాట్లాడగా టిట్ కో ఇల్లు అవకాశం లేదు ఇంటి స్థలం తప్పకుండ ఇద్దాం అని చెప్పారని, ఎక్స్ గ్రేషియా విషయం కూడా మంత్రి సవితా ఎమ్మెల్యేని అడగగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పందిస్తూ ఎక్స్ గ్రేషియా ఇచ్చే బాధ్యత నాది తప్పకుండా ఇస్తాను అని చెప్పారని తెలియజేశారు. అనంతరం బార్బర్ షాపులకు 200 యూనిట్లుఉచితం గా ఇచ్చేవిషయమై సిఎండి తో మాట్లాడుతూ చేనేతలకి 500 యూనిట్లు పైబడి వచ్చిన యూనిట్ కి బిల్లు కట్టే విధంగా ఉన్న పద్ధతి ప్రకారం నాయీ బ్రాహ్మణ బార్బర్ షాపులకి కూడా 200 యూనిట్లు ఉచితంగా ఇచ్చి 200యూనిట్లు కంటే ఎక్కువ కాల్చుకునేటువంటి యూనిట్లకు బిల్లు కట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించటమైనది. ఆదరణ పథకం ద్వారా పనిముట్లు త్వరలో అందించటం జరుగుతుందని మంత్రి సవితాజేఏసీ ప్రతినిధి వర్గానికి తెలిపారు. మంత్రి సవితా టైం కేటాయించి సానుకూలంగా స్పందించి నాయీబ్రాహ్మణ సమస్యలపై ప్రత్యేకంగా స్పందించటం స్వాగతించ వలసిన అంశం అని అన్నారు. నాయీబ్రాహ్మణజేఏసీ ప్రతినిధి వర్గం సవితా ను ధుశ్యాలువా తో చిరు సత్కారం చేశారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు టి దుర్గారావు ఎమ్ ఎస్ వి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# ఎన్నో ఒడిదుడుకుల మధ్య అన్నదాతలు

**నాదెండ్ల జులై14 మనసులో మాట**



రైతు లేనిదే రాజ్యం లేదు అన్నదాతలె దేశానికి వెన్నెముక జైకిసాన్ అంటూ జేజేలు పలుకుతూ పల్లకీల మూతలే మాటలు కోటలు దాటుతున్నాయి. చేతులు తంగేళ్లు దాటడం లేదన్నట్టు ఉంది నిజానికి రైతు శ్రమకు తగినంత గుర్తింపు గౌరవం ఇస్తున్నామంటే అది లేదని చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిపోయిన వ్యవసాయ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుంది కానీ పారిశ్రామిక సాంకేతిక సేవ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. జాతీయ స్థూల విలువ జోడింపులు ( జీవీవీ) వ్యవసాయం తాను అనుబంధ రంగాలు వాటా తగ్గుతుంది కృత్రం మీద ఏఐ అన్ని రంగాల్లోనూ ప్రవేశించే ప్రగతి పరుగులు పెట్టిస్తుంటే వ్యవసాయ రంగం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాగా పూనా జరుగుతుంది. రైతుల ఆత్మహత్యలు ఆపలేకపోవడం పాలకుల లోపమా రైతుల శాపమా ఏది ఏమైనా బలిపీఠంపై ఉన్న సాగును బాగుపడేలా చేస్తూ రైతును రాజులు చేసే సంఘటన ఏమో కానీ కనీసం ఆత్మహత్యలను నివారించవలసి ఉంటుందని కాదన లేని నిజం అప్పుడే నేటితరం యువత రంగంలోకి రాగలరు. ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కల్పించడం అభినందనీయమే కానీ మనదేశంలో ఎక్కువమందికి జీవనోపాధి కల్పించే సాగును దాన్నే నమ్ముకున్న రైతాంగం బాగుపడ్డ రోజే వారి జీవితాల్లో ఆనందం. ఏడాది వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది అలానే జులై నెల దాటిన ఋతుపవనాలు తొలకరి కురిసి మెరిపించింది జూలై అయిపోయిన ఆకాశమేగాకృతం అయి ఉంటుంది కానీ వర్షాలు పడటం లేదు, తొలకరి వానాలకు నాటిన పట్టి తదితర పంటల కోసం రైతు నో సిటీ నా చేయి పెట్టి ఆకాశం వైపు ఆ ఎదురు చూస్తున్న పరిస్థితులు ఎన్నేళ్లయిన మారనే లేదు. లేదు. మనదేశంలో మనదేశంలో అన్నదాతలకు ఎంతో ముఖ్యమైన కాలం ఇదే, జాతికి మెతుకునిచ్చి బతుకు నిలిపే రైతన్నపడమని పొత్తుచేసి పూతలు పూయించి కోతలు కోయిస్తున్న బురదల మనిషి భువన చేసే పుణ్యపురుషుడు అన్నదాత తొలకరి వానలకు ముందుగా నాలుగు సార్లు దుక్కుతున్న విత్తనాలు వాడుతారు మొక్కలు మొలకెత్తింది మొదలు దానిని పసిబిడ్డలు చూసినట్లు అపురూపంగా చూసుకుంటాడు. కలుపు తీస్తాడు మందులు వేస్తాడు పంటలు చేతికి అందేసరికి అనావృష్టి అతివృష్టి వలన పైరు ఎండిపోవడం కొట్టుకుపోవడం జరుగుతుంది. విత్తనాల ఖర్చులు కూడా తిరిగిరాని దయానియాస్థితి వ్యవసాయం పండిన పండకపోయినా రైతు నిరాశ చందకుండా ముందుకు సాగుతాడు ఈ పరిస్థితి ఈనాటిది కాదు తరతరాలుగా వస్తున్నది స్థితి మనదేశంలో సాగు రంగంలో దండగ పండగ రెండు ఉంటాయి ఈరంగంలో ఒకప్పుడు పడితే మరొకప్పుడు ఉండదు అయినా పండలేదని రైతు కాడి వదిలేస్తే అందరికీ ఆహార వేల ప్రకృతి ఇత్పత్తులకు తోడు పాలకుల ఉదాసీనత వ్యాపారుల దోపిడీ నాశరకం విత్తనాలు నకిలీ పురుగుమందులు నాణ్యతలేని ఎరువులు ఇలా అనేక విధానాలుగా అష్ట కష్టాలు పాలైన అనుభవిస్తూ అధికమిస్తూ పంట పండిస్తారు చివరకు పండిన పంట అమ్ముకునే నాటికి గిట్టుబాటు ధర ఉండదు. అలా అని రైతులు నిరాశకు నిశ్రుహకు నిశుహకు లోనే లోనైతే మనం బతికేది ఎలా, రైతులను ప్రకృతి పాలకులు వ్యాపారులు దగా చేస్తున్న వ్యవసాయాన్ని వదులుకోలేడు, కాడి దించే ప్రసక్తే లేదు రెయిన్బోలు ఎండైనా వానైనా సరే నిత్యం పాడవుతల్లిని వ్యవసాయాన్ని నమ్ముకుని అదేపనిచేస్తుంటాడు. వారి శ్రమ వెలకట్టలేనిది సూర్యుడైన మబ్బులు సాటి కెళ్ళి కాసేపు విశ్రాంతి తీసుకుంటాడేమో గాని రైతుకు మాత్రం ఆ విశ్రాంతికి లేదు దేశానికి పటెడన్నం పెట్టేందుకు ఫలితం మీద ధ్యాస లేకుండా పోరాడుతూనే ఉంటాడు దళారుల వ్యాపారులు దోపిడీ నుంచి విముక్తి కల్పించాలి. రైతులకు పంట గిట్టుబాటు కల్పించున్నాడే ఈ తరం యువత వ్యవసాయం వైపు మల్లుతారు. పట్టణాలకు వలసల సంఖ్య తగ్గుతుంది దేశ సౌభాగ్యానికి పునాదిరాళ్లయిన అన్నదాతలు చల్లగా ఉంటేనే మన కడుపు చల్లగా ఉంటుంది ఈ దేశంలో సాగు రంగాన్ని తరతరాలుగా పట్టి పీడిస్తున్న ఆత్మహత్యలు సామాజిక రుగ్మతలు తరిమివేయ వలసిన ముమ్మాటికి ప్రభుత్వాలదే, ఇదంతా రైతుకు చేయవలసిన అందరి కనీస బాధ్యత పాలకులు ఏమిచ్చిన రైతు రుణం తీర్చుకోలేరు సాగును నమ్ముకున్న అన్నదాతలు ఆత్మహత్యలు నివారించినపప్పుడే వారి జీవితాల్లో వెలుగులు నింపిన రోజు అన్నదాతలకు నిజమైన పండుగ.

# ఈనెల 24వ తేదీ వరకు ఎస్ ఐ ఆర్ గడువు పెంపు

**నాదెండ్ల జులై 14 మనసులో మాట**



ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అధికారి అభ్యర్థన మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 24వ తేదీ వరకు ఎస్ ఐ ఆర్ గడువు పెంచినట్లు తాసిల్దార్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ గడువు ఈరోజుతో ముగియనుండగా మరికొంత సమయం కావాలని ఏపీ సీఈఓ అభ్యర్థన మేరకు కేంద్ర ఎన్నికల సంఘం మరో 10 రోజులు గడువు పొడిగించింది అన్నారు. జులై 24 వరకు కొనసాగనున్న ఎస్ఐఆర్ ప్రక్రియ బిఎల్వోలు ప్రతి ఇంటికి తిరిగి ఈ ప్రక్రియ పూర్తి చేస్తారన్నారు. పోలింగ్ కేంద్రాలు రేష్నలైజేషన్ పూర్తి చేయడానికి జూలై 24వ తేదీ వరకు గడువు ఉంది అన్నారు. జులై 31న ఓటర్లు ముసాయిదా జాబితా విడుదల చేస్తారన్నారు. జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల జాబితా పై క్లైములు, అభ్యంతరాలు దాఖలు చేసుకునే అవకాశం ఉంది అన్నారు. దాఖలు అయిన క్లైమ్లు, అభ్యంతరాలను జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 లోపు అధికారులు పరిష్కరిస్తారు అన్నారు. అక్టోబర్ మూడవ తేదీ ఓటర్ల తుది జాబితా ప్రచురణ జరుగుతుంది అన్నారు. ఇంకా ఎవరైనా ఎస్ ఐ ఆర్ ఫారం లో అందచేయాలనుకుంటే వెంటనే వారు వారికి కేటాయించిన బిఎల్ఓ లకు అందజేయాలని కోరారు.



# స్వచ్ఛ రథం' నిర్వహణలో నూజెండ్ల మండలం ప్రథమ స్థానం

**వినుకొండ -జూలై 14,, (మనసులో మాట )**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ రథం' (ప్లాస్టిక్ మరియు పనికిరాని వ్యర్థాల సేకరణ) కార్యక్రమాన్ని నిర్వహించడంలో పల్నాడు జిల్లాలో నూజెండ్ల మండలం ప్రథమ స్థానంలో ఉన్నది. స్వచ్ఛ రథం నిర్వాహకుడు చింతపల్లి సురేష్ ని పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ అబినందించి ప్రశంశా పత్రం అందజేశారు. అవార్డు పొందిన చింతపల్లి సురేష్ కి మండల పరిషత్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలకు స్వచ్ఛ రథం వచ్చినప్పుడు ఇంటిలోని పనికిరాని ప్లాస్టిక్ లేదా పాత వస్తువులను ఈ రథానికి ఇస్తే, వాటి విలువకు సమానంగా నిత్యావసర వస్తువులు లేదా ఇతర నిత్యావసరాలు అందచేస్తారని తెలిపారు. ఈఅవకాశాన్ని గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భారతిది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ హత్య..

- **మృతురాలి సోదరుడు ఎర్రం తిరుపతి రెడ్డి ఆరోపణ**

**వినుకొండ జూలై 14,, (మనసులో మాట )**



విసుకొండ మండలం లోని విఠంరాజుపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఇద్దరు పసిపిల్లలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఉదయం ఈ ఘటన ఆత్మహత్యగా ప్రచారంలోకి రాగా, మృతురాలి కుటుంబ సభ్యులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది ముమ్మాటికి ఆత్మహత్య కాదని, భర్త సునీల్ రెడ్డి, అతని తల్లిదండ్రులే పక్కా పథకం ప్రకారం విషప్రయోగం చేసి ముగ్గురినీ దారుణంగా హత్య చేశారని వారు సంచలన ఆరోపణలు చేశారు. ఘటన స్థలంలో లభ్యమైనట్లు చెబుతున్న సూసైడ్ లేఖపై మృతురాలి అన్న యర్రం తిరుపతి రెడ్డి స్పందిస్తూ.. ఆ లేఖలో ఉన్న రాత తన చెల్లి భారతి ది ఎంత మాత్రం కాదని స్పష్టం చేశారు. తన చెల్లి ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, ముందే ముగ్గురినీ చంపేసి, ఆపై తప్పుదారి పట్టించేందుకు ఉరివేసినట్లు నాటకమాడుతూ ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోరంపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని, పోస్ట్‌మార్టం నివేదికలో అసలు నిజాలు నిగ్గు తేలుతాయని మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.





# తెలుగుదేశం సీనియర్ నాయకులు రాయన్న చౌదరి మృతి పట్ల ఎమ్మెల్యే ప్రత్తిపాటి సంతాపం

**నాదెండ్ల జులై 14 మనసులో మాట**

మండలంలోని చిరుమామిళ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోయ రాయన్న చౌదరి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా,చిరుమామిళ్ల గ్రామం వెళ్లి రాయన్న చౌదరి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మీరు వెంట గ్రామ టిడిపి నాయకులు భువనం శ్రీనివాస్ రెడ్డి, గాదే బ్రహ్మారెడ్డి, గంట హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## నేడు రేపల్లెలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రేపల్లె జులై 14 మనసులోమాట**

ఈనెల15 వతేది బుధవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు రేపల్లె టౌన్ లో 33KV నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఇసుకుపల్లి , నిజాంపట్నం రోడ్డుకి ఇరువైపుల, మజీద్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మరియు బేతపూడి, ఉయ్యూరువారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఈ ఈ డి శ్యామ్ సుధాకర్ బాబుతెలియ జేశారు.

# అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు, అధికారం పోగానే వెంటాడుతున్న కేసులు

**నాదెండ్ల జులై 14 మనసులో మాట**

వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామంలో అరాచకాలకు పాల్పడి పార్టీ అధికారం పోగానే వైసీపీ నాయకులని చేసిన అరాచకాలపై కేసులు వెంటాడుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో 2007వ సంవత్సరంలో చిరుమామిళ్ల విద్య గ్రామాభివృద్ధి ప్రదాత గోల్కొండ గ్రూప్ సంస్థ చైర్మన్ మొట్టమొదటిగా గ్రామ అభివృద్ధిలో భాగంగా క 1, 60,000,00లక్షలు గ్రామంలో గ్రామస్తుల మంచినీటి సమస్య తీర్చేందుకు రక్షిత మంచినీటి పథకాన్ని చెరువును ఏర్పాటు చేసి దాత రామిరెడ్డి సొంత నిధులు 45 లక్షల రూపాయలు ఖర్చు చేసి 660 గృహాలకు ఉచితంగా మంచినీటి కులాలు ఏర్పాటు చేసి రక్షిత మంచినీటి పథకాన్ని గ్రామ పంచాయతీకి అప్పగించారు. దీనికి తోడు మినరల్ వాటర్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయించారు. 2019 వరకు ఈ పథకం సాఫీగా కొనసాగగా 2019లో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిని వైసీపీ నాయకులు ఆధీనంలోకి తీసుకున్నారు. 2021 లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామ వైసిపి నాయకుడు సింగారెడ్డి కోటిరెడ్డి, భార్య సింగారెడ్డి లక్ష్మి ని సర్పంచ్ గా ఎన్నుకున్నారు. అప్పటి నుండి ఈ పథకం కోటిరెడ్డి చేతుల మీదకి పోయింది. విద్యుత్ శాఖకు చెల్లించవలసిన 28 లక్షలు చెల్లించకుండా సొంతానికి వాడుకున్నారు. దీనికి తోడు 68 లక్షలు ఫ్రాడ్ జరిగింది. పంచాయతీలో కొన్ని నిధులు డ్రా చేశారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి ₹1000 చొప్పున 12 లక్షలు సంవత్సరానికి, ఐదు సంవత్సరాలకు 60 లక్షల రూపాయలు వసూలు చేసి ఐదు సంవత్సరాలలో 26 లక్షల రూపాయలు కరెంట్ బిల్లులు చెల్లించలేదు, మంచినీటి చెరువుకి సంవత్సరానికి నాలుగు సార్లు నీరు పెట్టామని ప్రతిసారి నీటి ఖర్చు కింద పంచాయతీ నిధి రెండు లక్షల రూపాయలు డ్రా చేశారు. సంవత్సరానికి 8 లక్షల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలు పంచాయితీ నిధుల నుండి 40 లక్షలు డ్రా చేశారు. అలాగే పంచాయతీ ఎకౌంట్లో నుంచి వాటర్ ట్యాంక్ కి రిపేరు, మోటర్లు కొనడానికి కరెంటు తొలగించినందుకు, కరెంటు లైన్ వేయటానికి పంచాయతీ నుండి28 లక్షల రూపాయలు పంచాయతీ నిధుల నుండి డ్రా చేశారు. మొత్తం దీనికి 68 లక్షల రూపాయలు పంచాయతీ నిధులు ఖర్చు చేసినట్లు ఆరోపణలు వెలివెత్తాయి.2024 నుండి ఇప్పటి వరకు శివరామ కోటిరెడ్డి వాటర్ ట్యాంకి తన ఆధీనంలో తీసుకొని 19 లక్ష రూపాయలు వసూలు చేసి విద్యుత్ బిల్లులు చెల్లించకుండా సొంతానికి వాడుకున్నారు. సింగారెడ్డి కోటిరెడ్డి, అప్పటి సర్పంచి కోటిరెడ్డి భార్య సింగారెడ్డి లక్ష్మి, శివరామ కోటిరెడ్డి పై గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. స్పందించి ఫిర్యాదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావును విచారణ చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష్మణరావు విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేశారు. దీనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వటంతో నాదెండ్ల డిప్యూటీ ఎంపీడీవో తోకల వెంకటేశ్వర్లు ముగ్గురిపై ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం సింగారెడ్డి కోటిరెడ్డి, ఆయన సతీమణి అజ్ఞాతంలోకి వెళ్లారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏపీ మోడల్ పాఠశాల ప్రహరీ గోడను అన్యాయంగా పడగొట్టి ఎమ్మెల్యే విడుదల రజిని పేరుతో రహదారి నిర్మించి ఆర్చి ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటాం అనడంతో మరలా ప్రహరీ గోడను ఏర్పాటు చేశారు. వైసీపీలో నరసరావుపేట ఎంపీగా కొనసాగిన లావు శ్రీకృష్ణదేవరాయలు చిరుమామిళ్ల గ్రామంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు చిరుమామిళ్ల వెళ్ళగా కోటిరెడ్డి వాళ్ల అనుచరులు ఎంపీని ప్రైవేటు కార్యక్రమానికి వెళ్లకుండా గ్రామం మధ్యలో అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎంపీని ప్రవేట్ కార్యక్రమానికి తీసుకుపోయారు. గత ఏడాది నాదెండ్ల ఎంపీడీవో స్వరూప రాణి గ్రామపంచాయతీలో ఒక ఫిర్యాదు పై విచారణ జరిపేందుకు రాగా కోటిరెడ్డి కులం పేరుతో ఎంపీడీవో స్వరూప రాణిని దూషించడంతో ఎంపీడీవో స్వరూప రాణి నాదెండ్ల పోలీస్ స్టేషన్లో కోటిరెడ్డి తనను కులం పేరుతో దూషించి విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు చేయడంతో నాదెండ్ల పోలీసులు ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అధికారం ఉన్నప్పుడు ఉగ్రరూతులు ఊగి అరాచకాలకు పాల్పడితే ప్రభుత్వం పోయిన తర్వాత కోటిరెడ్డిని వరస కేసులు వెంటాడుతున్నాయి.



# రైతులను కంటికి రెప్పలా చూసుకొనే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం – ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు

**పెదనందిపాడు జూలై 14 (మనసులో మాట)**

ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఈ సందర్భంగా బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గత 2నెలలుగా ఎలినినో సమస్యపై ప్రజలలో ఆందోళన నెలకొంది.ఎలినినో సమస్య కొత్తదేమి కాదు 1950,1970,1997,2009లో కూడా ఏలినినో తీవ్రత ఎదురుకున్నాం.ఎలినినో సమస్య ప్రభావం నేడు వేడి గాలులు పసిఫిక్ మహాసముద్రం మూలంగా భారతదేశం మొత్తం ఏర్పడింది.ఇప్పటికే నెలరోజులుగా ఎలినినో సమస్య మూలంగా ఖరీఫ్ పంటలకు ఇబ్బందులు కలిగిస్తాయని అన్నారు. రైతాంగం వేసిన పంటలు నాణ్యత తగ్గుతుంది, దిగుబడి తగ్గుతుంది, వర్షాలు సకాలంలో పడవు, నీటి కొరత ఏర్పడుతుంది .రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తొలిగా ఎలినినో సమస్యను ముందుస్తుగా గుర్తించి జలాశయాలను గతంలోనే నింపుకున్నాయి, అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని చెరువులు, కుంటలు నీళ్లతో నింపుకున్నాము.రైతాంగానికి కూడా నీరు ఎక్కువ అవసరమయ్యే పంటలను వేయాలని వ్యవసాయ శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశాం.రైతాంగానికి కావలసిన విత్తనాలు, ఎరువులు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.పంట కాలువల ద్వారా నీటిని విడుదల చేయరని కొంతమంది వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారు,వాటిని నమ్మవద్దని ఎమ్మెల్యే తెలిపారు. కృష్ణా వెస్టర్న్ కెనాల్ ద్వారా రేపే ఇరిగేషన్ గౌరవ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారు నీళ్లను రైతాంగానికి అవసరం కోసం వదులుతున్నారు.ఇప్పటికే పంటకాలువలు, చెరువుల మరమ్మత్తుల కోసం నిధులు వెచ్చించి పనులు పూర్తి చేసి నీటితో నింపుకున్నామని,పెద్దలు, పిల్లలు ఎలినినో సమస్యతో పాఠశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు.విద్యుత్ పొదుపుగా వాడుకోవాలి,నీళ్లను జాగ్రత్తగా వాడుకోవాలి ఎలినినో సమస్యను అధికమించాలని సూచించారు.







# పల్నాడు చరిత్రలోనే సువర్ణ అధ్యాయం

- ఆధునిక దేవాలయం మెడికల్ కళాశాల
- పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ కి 100 ఎంబిబిఎస్ సీట్లు కేటాయింపు పట్ల హర్షం
- రాష్ట్రంలో అతి పెద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాల పిడుగురాళ్లదే
- పల్నాడు ప్రాంతంపై సీఎం చంద్రబాబు కు ఉన్న అభిమానానికి నిదర్శనం
- త్వరలో పిడుగురాళ్ల మెడికల్ కళాశాలలో సీఎం చంద్రబాబు పర్యటన
- మూడు దశాబ్దాలు ఆదరించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది
- వ్యక్తిగత నిధులతో 4.50 లక్షల పేపర్ మెడికల్ కవర్ల పంపిణీ



**దాచేపల్లి , జూలై 14: మనసులో మాట**

పల్నాడు చరిత్రలోనే ఈరోజు సువర్ణ అధ్యాయాలతో లిఖించవలసిన రోజని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం పిడుగురాళ్ల మెడికల్ కళాశాలలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలతో కలసి పాల్గొన్నారు. మొట్టమొదటిసారి 1994లో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు పరిస్థితులు వేరే విధంగా ఉండేవన్నారు. పల్నాడు అభివృద్ధికి నోచుకోక కక్షల కార్పణ్యాలతో రగిలిపోతూ ఉండేదన్నారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఫ్యాక్షనిజాన్ని రూపుమాపాలని అప్పుడే నిర్ణయించుకున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో, లేదా ఘర్షణల లో గాయపడిన వ్యక్తులను వైద్యం కోసం తీసుకువెళ్లాలంటే దూరంగా ఉన్న గుంటూరు లేదా నరసరావుపేట తరలించవలసి వచ్చేదన్నారు. ఈ లోపు ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసి వచ్చేది అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య వైద్యం, అగ్రికల్చరల్, హార్టికల్చర్, టూరిజం రంగాలు అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందని సీఎం చంద్రబాబు తనకు సూచించారన్నారు. అప్పటి నుండి నిర్విరామంగా కృషి చేస్తూ ఉండటం వలన పల్నాడులో ఫ్యాక్షనిజం రూపుమాసిపోయి అభివృద్ధి పథం లో పయనిస్తుందన్నారు. రాష్ట్రంలో అనేక మెడికల్ కళాశాలలు పి పి పి విధానంలోకి పోయినప్పటికీ పిడుగురాళ్ల మెడికల్ కళాశాల పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడవబడుతుందన్నారు. దీన్నిబట్టి సీఎం చంద్రబాబుకు పల్నాడు ప్రాంతం పట్ల ఉన్న అభిమానం అర్థం అవుతుందన్నారు. మనిషి ఏ రంగంలో అభివృద్ధి చెందాలన్న ఆరోగ్యం అతి ముఖ్యమైనది అన్నారు. రాష్ట్రంలో తనకు తెలిసి అతిపెద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాల పిడుగురాళ్ల మెడికల్ కళాశాలే అన్నారు. త్వరలో సీఎం చంద్రబాబు పిడుగురాళ్ల మెడికల్ కళాశాలలో పర్యటించనున్నారని చెప్పారు. వేలాదిమంది ప్రాణాలను కాపాడే ఆధునిక దేవాలయం పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ హాస్పటల్ అన్నారు. ఇంతటి ప్రాధాన్యత గల మెడికల్ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఇక్కడ ఆర్వో ప్లాంట్ మంజూరు చేశామన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ఎంపీ కృష్ణరాయలతో కలసి నిర్విరామంగా కృషి చేస్తామన్నారు. తనను గత 32 సంవత్సరాలుగా ఆదరించి వరుసగా ఏడుసార్లు పోటీ చేసే అవకాశం కల్పించిన పల్నాడు ప్రజల రుణం తీర్చుకోవడం తన బాధ్యత అన్నారు. నియోజకవర్గంలో ఉన్న దాచేపల్లి, గురజాల, మాచవరం ప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా తన వ్యక్తిగత నిధులతో ఆయా ఆసుపత్రులకు అవసరమైన ఏసీ, ఫ్రిజ్ లు, ఫర్నిచర్ ఇతర సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏ మందులు ఎప్పుడు వేసుకోవాలో డాక్టర్లు చెప్పినప్పటికీ గుర్తు ఉండదన్నారు.

ఈ నేపథ్యంలో ఏ టాబ్లెట్స్ ఎప్పుడు వేసుకోవాలో సూచించే 4.50 లక్షల పేపర్ కవర్లను తన వ్యక్తిగత నిధులతో తయారు చేయించినట్లు చెప్పారు. వీటిని త్వరలో ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేస్తామన్నారు. జనరల్ హాస్పిటల్ లో ఓపీలు మరింత పెరిగే విధంగా వైద్యులు కృషి చేయాలని కోరారు. మెడికల్ కళాశాల పల్నాడు ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని యరపతినేని స్పష్టం చేశారు





## డి ఆర్ సి సమావేశానికి అధికారులందరూ

# హాజరు కావాలి ..

- సరైన నివేదికలతో హాజరై సమాధానాలు చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ రాజాబాబు

**ఒంగోలు జులై 14 , (మనసులో మాట)**

రేపు కలెక్టరేట్లో జరిగే డి.ఆర్ .సి సమావేశం కు సంబంధించి అధికారులందరూ సరైన నివేదికలతో హాజరయ్యి సమాధానాలు చెప్పుటకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో రేపు నిర్వహించనున్న డిఆర్సి మీటింగ్ కు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమీక్షిస్తూ గత నవంబర్ 2025న జరిగిన డిఆర్సి సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన పలు అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు సమస్యలు అన్నదాత సుఖీభవ ,ఆర్డబ్ల్యూఎస్ తదితర అంశాలను ప్రజా ప్రతినిధులు లేవనెత్తే అవకాశం ఉన్నందున విషయాలను కూలంకుషంగా వివరించే విధంగా సంబంధిత అధికారులు ఉండాలన్నారు. సమస్యలను సమగ్రంగా వివరించాలని అంతేకాకుండా ఆర్థిక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకరికల్లు లో రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత: ఏపీసీపీడీసీఎల్ ప్రకటన

**నకరికల్లు, జులై, 14 మనసులో మాట.**

నకరికల్లు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (APCPDCL) పరిధిలోని నకరికల్లు గ్రామ పరిధిలో ఆర్డీఎస్ఎస్ (RDSS) పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15/07/2026 మరియు 16/07/2026 తేదీలలో ఉదయం 08:30 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ పనుల కారణంగా నకరికల్లు పరిధిలోని బి సి కాలనీ, యానాది కాలనీ, రాందాసు బజారు, మరియు కొండ కింద ఇందిరమ్మ కాలనీలలో సరఫరా నిలిపివేయబడుతుందని వివరించారు. ఈ తాత్కాలిక అంతరాయానికి గాను విచారం వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని నకరికల్లు ఏపీసీపీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (AEE) కోరారు.





# దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి జులై 14, (మనసులో మాట)**

మంగళవారం దర్శి పట్టణం లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు "ప్రజా దర్బార్ ప్రజల సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి . ప్రజలు మరియు కార్యకర్తలు నుంచి వినతులను స్వీకరించడం జరిగింది. ప్రతి ఒక్కరి సమస్యను విని... సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేస్తూ అర్జీదారులకు భరోసా కల్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి.



# ఐలవరం అద్దేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**భట్టిప్రోలు,జులై 14 ( మనసులో మాట )**

భట్టిప్రోలు మండలంలోని ఐలవరం,అద్దేపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి వివరించారు. వ్యవసాయాధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్ట పైరుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.జనుము, జీలుగ, పిల్లిపేసర జాతి మొక్కలను పూతదశలో మట్టిలో కలియుదున్నడం ద్వారా అత్యధికంగా నత్రజని మరియు సేంద్రియ పదార్థాన్ని అందించి భూసారాన్ని అభివృద్ధి పరచుకోవచ్చునన్నారు. అదేవిధంగా రైతులు అందరూ కూడా రైతు సేవా కేంద్రాల సిబ్బందితో వారు సాగు చేసిన పంటలను ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని మరియు ఏపీ ఏఐఎంఎస్లో ఎరువులు పంపిణీ విధానం గురించి వివరించారు. ఇకమీదట ఏపీ ఏఐఎంఎస్ ద్వారానే ఎరువులు పంపిణీ జరుగుతుందని వివరించారు. అదేవిధంగా రేపు (బుధవారం) బాపట్ల వీ కన్వెన్షన్ హాలు నందు కిసాన్ మేళా కార్యక్రమం జరుగుతుందని, రైతులు ఈ కార్యక్రమంలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏవో బ్రహ్మారెడ్డి కోరారు.

# శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- భక్తి ,సేవాభావంతో 4500 వేల మందికి అన్న ప్రసాదం
- 40 మంది దాతల సహకారంతో నిరంతర అన్నదాన కార్యక్రమం
- ఆకలితో వచ్చే వారికి అన్నప్రసాదం.. భక్తుల ప్రశంసలు అందుకుంటున్న ట్రస్ట్



**మంగళగిరి జూలై 14 (మనసులో మాట )::**

మంగళగిరి శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర అమావాస్య సందర్భంగా అన్నదాన మహోత్సవ కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల సందడితో పాటు భక్తి కాంతులు వెదజల్లుతూ శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం మంగళవారం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తో పాటు దుంపల సుబ్బారావు అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి పానకాల స్వామి ఆలయ మెట్ల మార్గంలో సాగే ఈ అన్నదాన కార్యక్రమం పరమశివులు ఆశీస్సులతో భక్తుల సహకారంతో ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూనే ఉందని ఆయన అన్నారు. ప్రతి అమావాస్య రోజున 4500 మందికి అన్న ప్రసాదం అందజేస్తున్న ఈ సేవ కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు ట్రస్ట్ సభ్యులు భక్తులు దాతలు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు విశేషమైనవని ఇంతకాలం విరామం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో భక్తులకు అన్న ప్రసాదం అందించడం ఆధ్యాత్మికతకు మానవత విలువలకు ప్రతిక అని అభినందించారు..........ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు గా ఎటువంటి విరామం లేకుండా ప్రతి నెల అమావాస్య సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదారత వల్లే భక్తులకు ఆహారం అందించే అవకాశం లభిస్తోందని అన్నారు. "భక్తుల సేవే పరమార్థం. ఆకలితో వచ్చే వారు అన్నప్రసాదం స్వీకరించి సంతృప్తిగా వెళ్లడం మాకు ఆనందాన్నిస్తుంది" అని సాంబశివరావు పేర్కొన్నారు. భక్తులు 4 వేల 500 మందికి పైగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని వారు తెలిపారు.. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారని పలువురు కొనియాడారు.ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే బస్సు సౌకర్యంతో పాటు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి లోకేష్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. ..భక్తులకు అన్నదానం చేస్తున్న పందేటి సాంబశివరావుకు వారు అభినందనలు తెలిపారు. భక్తుల సేవలో తరిస్తూ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్న సాంబశివరావును స్థానిక ప్రజలు, భక్తులు కొనియాడారు. సేవాభావంతో ఆయన ప్రతి అమావాస్యనాడు ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం విశేషం.సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు... అంగ ఉపేంద్ర వర్మాను ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, సభ్యులు గజమాలవేసి,శాలువాతో సత్కరించారు.. ఈ అన్నదాన కార్యక్రమంలో పుప్పాల కోటేశ్వరరావు, కర్నాటి శివ సత్యనారాయణ, కగ్గ శ్రీను, కోదాటి శ్రీనివాసరావు, పందేటి శ్రీనివాసరావు, రెడ్డి వీరరాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్ర బోయిన శ్రీనివాసరావు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి,ఉద్దంటి మురహరిరావు, శివ ప్రసాద్, రుద్రరాజు పెద్దిరాజు, పంచల శివ, నంగళం ప్రసాద్, దుంపల సోములు, గండికోట అచ్చయ్య, కటారి విష్ణుమూర్తి, చిరుమామిళ్ల రంగారావు, పెరుబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# రామాయణం భారతీయ జీవన విధానం జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు




**వేమూరు జులై 14 (మనసులో మాట )**

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వేమూరు మండలం చావలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ వాళేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) లో మంగళవారం నుండి శుక్రవారం వరకు జరుగు ధార్మిక కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో గోవింద నామాలతో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు ధార్మిక ఉపన్యాసం చెబుతూ రామాయణం భారతీయ జీవన విధానం అని రామాయణంలోని విషయాలు అన్నదమ్ముల అనుబంధాన్ని తండ్రీ కొడుకుల అనుబంధాన్ని భార్యాభర్తల అనురాగాన్ని ఏకపత్నీ వ్రతాన్ని, తనను నమ్ముకున్న వారు ఆంజనేయుడు, సుగ్రీవుడు, విభీషణుడు ఎలా చూసుకోవాలినీ విషయాలను మన కుటుంబ వ్యవస్థ ఏ విధంగా ఉండాలి అనే విషయాలన్నీ రామాయణంలో మన భారతీయ హిందూ ధర్మ జీవన విధానాన్ని తెలియజేస్తుందని ఉన్నారు ఈ కార్యక్రమంలో టీటీడీ ధార్మిక సేవా సభ్యులు పొన్నపల్లి సత్యనారాయణ, చవ్వాకుల శాంతకుమారి, గ్రామ పెద్దలు పట్టెల లక్ష్మీనారాయణ,సోమరౌతు లక్ష్మీధర్, వెంకటేశ్వరరావు,వెంకయ్య, విష్ణుమొలకల శ్రీరామ్ కోటేశ్వర రావు గుడిపల్లి వెంకటేశ్వర్లు, అర్చకులు చావలి మణికంఠశర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఈనెల 16న కనిగిరి...
- 17న ఒంగోలులో పొగాకు రైతు దీక్ష
- వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వెల్లడి



**ఒంగోలు జులై 14, (మనసులో మాట)**

రైతులు పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి అని వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 16 న కనిగిరి, 17 న ఒంగోలు లో "పోగాకు రైతు దీక్ష " కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ,దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఒంగోలు పార్టీ ఆఫీస్ లో విలేకర్ల సమావేశం లో పోగాకు రైతు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతుల పరిస్థితి అగమ్య గొచరంగ వుంది అని పండించిన పంటకి గిట్టుబాటు ధర లేక కనీషం కూలీలకు డబ్బులు కూడా ఇచ్చే పరిస్థితి లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వుంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే రెండు సార్లు అధికారులతో ,మంత్రులు, ఎమ్మెల్యేలతో లతో సమావేశం ఏర్పాటు చేసి పోగాకు కొనుగోలు చేయాలని చెప్పగా కనీసం కంపెనీ లు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. జిల్లాలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు లు పోగాకు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి స్వయంగా రైతుల కష్టాలు తెలుసుకున్న వ్యాపారులనుండి స్పందన లేదని అన్నారు. అందుకే పోగాకు రైతుల కష్టాలు చూసి వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతున్నాము అని అన్నారు. ప్రభుత్వం వెంటనే మార్కెట్ ఫెడ్ ను రంగంలోకి దించి రైతుల నుండి పోగాకు కొనుగోలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1000 కోట్ల రూపాయలు మార్కెట్ ఫెడ్ కు కేటాయించాలి అని డిమాండ్ చేశారు . ఇప్పటికి జిల్లాలో 30% మాత్రమే పోగాకు కొనుగోలు చేశారు అని ఇంకా 70% రైతుల వద్దే పోగాకు వుంది అని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 16 వ తేది కనిగిరి లో 17 న ఒంగోలు లో పోగాకు రైతులతో కలిసి దీక్షలు చేసి ప్రభుత్వం పై వత్తిడి తీసుకొస్తాము అని అన్నారు .అప్పటికి రైతులకు న్యాయం జరగకపోతే మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి ఏ విధంగా పోరుబాట చేయాలో నిర్ణయిస్తాము అన్నారు.కావున జిల్లాలోని రైతులు కనిగిరి ఒంగోలు లో జరిగే పోగాకు రైతు దీక్షలో పాల్గొనవలసిందిగా కోరారు .ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ , ఒంగోలు పార్లమెంట్ పరుశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, కనిగిరి ఇంచార్జ దద్దాల నారాయణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కె. వి. రమణా రెడ్డి,రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు మారెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మారెళ్ల బంగారు బాబు పాల్గొన్నారు

# నమస్తే దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

- ఆరోగ్య పరిరక్షణ, భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం: అదనపు కమిషనర్ కె. వెంకటేశ్వరావు



**మంగళగిరి జులై 14 (మనసులో మాట )::**

నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రత, సంక్షేమం లక్ష్యంగా మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కళావేదికలో పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె. వెంకటేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని కొనియాడారు. వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. నమస్తే కార్యక్రమం ద్వారా పారిశుధ్య కార్మికులకు గౌరవప్రదమైన జీవనం కల్పించడంతో పాటు యాంత్రీకృత పారిశుధ్య వ్యవస్థను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలు అమలు చేస్తోందన్నారు.మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మల్లికా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం ఉంటుందని సూచించారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పారిశుధ్య కార్మికులకు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, మందులు అందజేశారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, వృత్తిపరమైన ఆరోగ్య జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు.నమస్తే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాల ద్వారా బీమా సదుపాయాలు కల్పించడంతో పాటు, విధి నిర్వహణలో భద్రత కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ కిట్లు) అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సురక్షిత పారిశుధ్య విధానాలు, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# గురుకుల పాఠశాల అధ్యాపకుల నిరాహార దీక్ష

**తాడేపల్లి జులై 14 (మనసులో మాట )::**

తాడేపల్లి సంఘీక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయం వద్ద రాష్ట్రంలో గురుకుల పాఠ శాలలో పనిచేస్తున్న అధ్యాపకులు. ఆందోళన. గత వారం రోజులుగా ఇక్కడే నిరాహార దీక్ష చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోకుండా మమ్ములను రోడ్డుపాలు చేసారని మండి పడ్డారు.. ఆందోళన చేస్తే పోలీసులు తమపై దాడిచేసి మహిళలు అని చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాపై చెతులు వేసి నెట్టివేస్తున్నారు.. నిన్న జరిగిన పోలీసుల దాడి లో చాలామందికి గాయాపాలైయారు.. ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీ నిలబెట్టు కోక ఇలా దాడిచేస్తారా అని మండిపడ్డారు.. ఇప్పిటికైనా రోడ్డున పడ్డ మాయందు దయ ఉంచి వెంటనే విద్యా శేఖ మంత్రి లోకేష్, మా శాఖ మంత్రి మమ్ములను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు..

# విజయలక్ష్మిపురంలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలు.. 56 బస్తాలు స్వాధీనం

**చీరాల జులై 14: (మనసులో మాట)**

చీరాల మండలం, విజయలక్ష్మి పురంలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై అధికారులు దాడులు నిర్వహించి 56 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ సప్లయ్ ఆఫీసర్ ఎ. జగన్మోహన్‌కు అందిన సమాచారంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో షాప్ నంబర్19కు చెందిన డీలర్ ఆవుల శారద వద్ద మొత్తం 56 బస్తాలు గుర్తించారు. రికార్డుల ప్రకారం 13 బస్తాలు మాత్రమే ఉండాల్సి ఉండగా, అదనంగా 43 బస్తాలు నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. అలాగే ఒక వాహనంలో మరో 15 బస్తాల రేషన్ బియ్యాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తహసీల్దార్ బి. ఓంకార్, సీఎస్ఆర్ఐ అధికారులు పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యంపై విచారణ చేపట్టిన అధికారులు, అక్రమ నిల్వలు మరియు రవాణాపై సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## సింగరాయకొండ లో రైలు కింద పడి నలుగురు సూసైడ్

**సింగరాయకొండ జూలై 14, (మనసులో మాట)**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వే స్టేషన్ లో మంగళవారం మధ్యాహ్నం విషాదకర ఘటన జరిగింది. రెండవ ప్లాట్ఫామ్పై అప్పటి వరకు కూర్చుని మాట్లాడుకుంటున్న భార్యాభర్తలు, ఇద్దరు చిన్న పిల్లలు ఆకస్మాత్తుగా గూడ్స్ రైలు రాగానే నలుగురు పట్టాలపై దూకినారు. రైలు కింద పడటంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు మృతులు ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో రైల్వే పోలీసులు రంగంలోకి దిగి వీరి మరణానికి గల కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. సంఘటనా స్థలంలో లభించిన డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా వీరు నెల్లూరు జిల్లా ఆర్వి కండ్రిక గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఆర్థిక ఇబ్బందుల లేక కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## గుండ్లపల్లిలో 'పొలం పిలుస్తుంది'.. రైతులకు సాగు మెలకువలపై అవగాహన

**నకరికల్లు, జూలై 14, మనసులో మాట.**

నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో మంగళవారం ఖరీఫ్ 2026 సీజన్ను పురస్కరించుకుని "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కే. దేవదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రైతులకు సాగుపై కీలక సూచనలు చేశారు.

**వ్యవసాయ అధికారి దేవదాసు సూచనలు:**

భూసార రక్షణ: ఖరీఫ్ పంటల్లో పచ్చిరొట్టె ఎరువుల సాగు వల్ల కలిగే లాభాలను వివరించారు. ఇవి భూమికి సహజమైన బలాన్ని ఇస్తాయని తెలిపారు.

పంటల మార్పిడి: రైతులు కేవలం ఒకే రకమైన పంటలు కాకుండా, అపరాల (పప్పుధాన్యాలు) పంటలు, సిరిధాన్యాల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు.

యాప్ ద్వారా ఎరువులు: యూరియా, డీఏపీ ఎరువులను ప్రభుత్వం కొత్తగా తెచ్చిన iAPAIMS 2.0 యాప్ ద్వారా పారదర్శకంగా ఎలా పొందాలో రైతులకు వివరించి, అవగాహన కల్పించారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో నకరికల్లు పీఏసీఎస్ డైరెక్టర్ కరాలపాటి వల్లి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు యు. ప్రియదర్శిని, స్థానిక రైతు నాయకులు మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారుల నిరంకుశత్వంపై కార్మికాగ్రహం

- **జీవోలను అపహాస్యం చేస్తూ లీవ్ పెట్టినా 'ఆబ్సెంట్' వేస్తూ దారుణ వేధింపులు**

**మంగళగిరి జూలై 14 (మనసులో మాట )::**



ఏపీఎస్ఆర్టీసీ మంగళగిరి డిపోలో డ్రైవర్లు, కండక్టర్ల పట్ల యాజమాన్యం వ్యవహరిస్తున్న బానిసత్వ పోకడలపై కార్మిక లోకం నిప్పులు చెరుగుతోంది. చట్టబద్ధమైన హక్కులను, ప్రభుత్వ నిబంధనలను సైతం తుంగలో తొక్కుతూ, రక్తం ధారపోసి పనిచేస్తున్న సిబ్బందిని మానసిక క్షోభకు గురిచేస్తున్న అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అమాంతం పెరిగిపోయింది. 'లీన్ అవర్స్' (రద్దీ లేని సమయం) అనేదే లేకుండా నిరంతరం కిక్కిరిసిన ప్రయాణికులతో ఊపిరాడని విధులను నిర్వహిస్తూ, కనీసం శ్వాస తీసుకునే విరామం కూడా లేక సిబ్బంది తీవ్రమైన అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఒకవైపు పని ఒత్తిడి కారణంగా గుండె సంబంధిత మరియు ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో రాష్ట్రవ్యాప్తంగా ఏడాదిలోనే వందలాది మంది ఆర్టీసీ ఉద్యోగులు అకాల మరణం చెందడం కార్మికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఇలాంటి కష్టకాలంలో విధిలేని పరిస్థితుల్లో నిబంధనల ప్రకారం మెడికల్ లీవ్ లెటర్లు, ప్రభుత్వ వైద్యుల ధృవీకరణ పత్రాలు సమర్పించినప్పటికీ.. అధికారులు దారుణమైన కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఆర్టీసీ లీవ్ నిబంధనలు మరియు ప్రభుత్వ జీవోల ప్రకారం మెడికల్ గ్రౌండ్స్పై లీవ్ పెడితే అర్హతను బట్టి దానిని 'ఎల్ఓపి' (LOP లాస్ ఆఫ్ పే) లేదా ఇతర లీవ్ కేటగిరీ కింద సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. కానీ, మంగళగిరి డిపో అధికారులు ఆ నిబంధనలను పూర్తిగా అపహాస్యం చేస్తూ, ఆన్లైన్ హాజరు వ్యవస్థలో వారిని అన్యాయంగా 'ఆబ్సెంట్' (గైర్హాజరు) గా నమోదు చేస్తున్నారు. కార్మికుల నోటికాడ కూడును లాగేస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్న అధికారుల ఈ నిరంకుశ వైఖరి వల్ల ఉద్యోగుల సర్వీస్ రికార్డులు నిలువునా దెబ్బతింటున్నాయి. ఆన్లైన్ రికార్డుల్లో కావాలనే 'ఆబ్సెంట్' అని చూపించడం వల్ల భవిష్యత్తులో రావాల్సిన సీనియారిటీని, ప్రమోషన్లను (Promotions) మరియు ఇతర సేవా ప్రయోజనాలను తుడిచిపెట్టే ఘోరమైన కుట్ర జరుగుతోందని కార్మికులు నిలదీస్తున్నారు. మేన్యువల్ గా ఇచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్లో అప్డేట్ చేయకుండా, ఉద్యోగుల క్రమశిక్షణపై కావాలనే మచ్చ తెచ్చేలా ఎందుకు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తీవ్రమైన సిబ్బంది కొరతతో ఉన్న ఆర్టీసీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, మంగళగిరి డిపోను ఖాళీ చేయించే ప్రతిపాదనలను విరమించుకోవాలని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేస్తోంది. ఈ దుర్మార్గపు మరియు ఏకపక్ష తప్పుడు హాజరు విధానాన్ని తక్షణమే సవరించి, జీవో ప్రకారం లీవ్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో మంగళగిరి డిపో సాక్షిగా ఉద్యోగ సంఘాల ఉమ్మడి మద్దతుతో యాజమాన్యానికి కనువిప్పు కలిగేలా, డిపోను పూర్తిగా స్తంభింపజేసేలా పెద్ద ఎత్తున ప్రత్యక్ష నిరసనలకు మరియు సమ్మెకు దిగుతామని కార్మిక లోకం తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తోంది.

## రీ సర్వేలో అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని
# ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగిన రైతులు

**వినుకొండ --జూలై 14,, (మనసులో మాట ):**

రీ సర్వేలో అవకతవకలు జరిగాయంటూ ఈపూరు మండలంలోని కొచ్చర్ల గ్రామంలోని రైతులు మంగళవారం రాత్రి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. వినుకొండకారంపూడి రహదారిపై ధర్నాకు కూర్చున్నారు. రెండవ విడత రీ సర్వేలో కొచ్చర్ల గ్రామంలోని భూములను సర్వే చేశారు. అయితే రీ సర్వేసమయంలో సర్వేయర్ల నిర్లక్షంగా వ్యవహరించారంటూ అందువలనే సర్వేలో అన్నీ తప్పులు వచ్చాయని, రెవిన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడడం వలనే భూములు వివరాలు సక్రమంగా లేవని అన్నారు. తహశీల్దారుకు, ఆర్ఎస్ఐకు తమ సమస్యను చెప్పినప్పటికి నిర్లక్షంగా సమాదానం చెప్పారన్నారు. సమస్య తీరేవరకు ఆందోళన విరమించేది లేదంటూ వినుకొండ కారంపూడి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ధర్నాలో గ్రామంలోని రైతులందరూ సంఘటితంగా పాల్గొన్నారు. రెవిన్యూ అధికారుల అక్రమాలకు రైతులు బలైనారంటూ నినాదాలు చేశారు. అధికారులు చేసిన తప్పులు కారణంగా గ్రామంలోని రైతులకు అన్నదాత సుఖీభవ పడలేదన్నారు.రెవిన్యూ అధికారులు వచ్చి తమ సమస్యలను పరిష్కరించే వరకు ధర్నా విరమించేది లేదన్నారు. సాయంత్రం 6 గంటల నుండి ధర్నా చేస్తున్నారు. రోడ్డుకు రెండు వైపుల భారీగా వాహనాలు నిలిచిపోయాయి.క్షేత్రస్థాయిలో అధికారులు స్వయంగా పరిశీలించి, పాత రికార్డులు, ఫీల్డ్ పరిస్థితులను ఆధారంగా తీసుకుని తప్పులను సవరించాలని రైతులు డిమాండ్ చేశారు. రీసర్వేలో జరిగిన లోపాలను సరిదిద్దకుండా నిర్లక్ష్యం చేస్తే తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి బాధిత రైతులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం వారి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

**యద్దపాడు జూలై 14**
**మనసులో మాట**



విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగము మరియు ఆపరేషన్ విభాగము వారు సి ఆర్ డి ఎ పర్యవేక్షక ఇంజనీర్ సి.హెచ్. రమేష్ ఆధ్వర్యములో ఎడ్లపాడు సెక్షన్ పరిధిలోని ఉప్పరపాలెం, గుత్తావారిపాలెం, ఉన్నవ, మర్రిపాలెం, బోయపాలెం, దింతెనపాడు, లింగారావుపాలెం, తిమ్మాపురం గ్రామాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్. వెంకటేశ్వర రావు, డి.పి. ఇ, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై .ఏడుకొండలు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 32 మంది అధికారులు, 98 మంది సిబ్బంది, 32 బృందాలుగా ఏర్పడి 1479 సర్వీసులు తనిఖీ చేసి మీటరు లేకుండా డైరెక్టుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 3 మందికి రూ 0.05 లక్షలు, మీటరు ఉన్నపటికీ అక్రమముగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 10 మందికి రూ 1.10 లక్షలు, అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరి లో విద్యుత్ వాడుకుంటున్న ఒక్కరికి రూ 0.05 లక్షలు, అనుమతించిన లోడు కంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 68 మందికి రూ 2.68 లక్షలు,మొత్తము రూ. 3.88 లక్షలు అపరాధ రుసుము విధించారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టం కు లోబడి ఉంటాయన్నారు. వినియోగదారులందరూ వారి ప్రేమిసెస్ లో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలనీ, ఒక వేళ సీలు లేక పోయినా, తుప్పు పట్టి ఊడి పోయినా, వెంటనే సంభదిత విద్యుత్ సిబ్బందికి రాత పూర్వకంగా తెలియచేయాలి. ముఖ్యంగా సాగర తీర ప్రాంతాలలోని మీటర్లకు ఉన్న సీలు త్వరగా పాడియే పోయే అవకాశం ఉన్నందున అప్పుడప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ అధికారుల తనిఖీలలో సీలు లేకపోవుట, ఉద్దేశ పూర్వకంగా వాటిని తొలగించుట, గాట్లు పెట్టుట వంటివి గమనించినచో విద్యుత్ చౌర్యంగా నిర్ధారించి కేసులు నమోదు చేయటం జరుగుతుంది. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం పనిచేయని మీటరు నుండి విద్యుత్ వాడుకున్నా, ఉండవలసిన మీటరుకు బదులు వేరే మీటరు పెట్టి సీలు లేకపోయినా విద్యుత్ చౌర్యం నిర్ధారణ అయినట్లే భావించబడుతుంది. మొదటి సారి తప్పిదానికి కాపౌండింగ్ పద్ధతిలో అపరాధ రుసుం చెల్లించినచో కేసు నుండి విడిచి పెడతారు. రెండవసారి తప్పిదానికి అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపి కఠినంగా వ్యవహరిస్తారు. అపరాధ రుసుము కట్టలేని పరిస్తితులలోరెవెన్యూ రికవరి చట్టం ఉపయోగించి ఆస్తులు జప్తు చేయాదురు. మొదటి సారికి తప్పిదానికి మూడు రెట్లు, రెండవసారికి తప్పిదానికి ఆరు రెట్లు విదించే అవకాశం విద్యుత్ చట్టంలో ఉన్నది. విద్యుత్ చౌర్యం సామాజిక నేరం అని విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 9440812263, 9440812360, నెంబర్లకు నేరుగా లేదా వాట్సాప్ ద్వార సంప్రదించవచ్చు అని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యముగా ఉంచబడతాయని అన్నారు. ఈ దాడులలో ఆపరేషన్ విభాగ డి ఈ ఈ అర్ . అశోక్ కుమార్ డి.పి.ఇ (విజిలెన్సు) డి .ఈ ఈ లు కే . రవి కుమార్, ఎన్ మల్లిఖార్జున ప్రసాద్, ఆపరేషన్ విభాగ ఏఈ ఈ కే . వెంకటేశ్వర రావు, డి.పి. ఇ (విజిలెన్సు) ఏ ఈ ఈ లు ఎం . సతీష్ కుమార్, యు . శివశంకర్, మరియు ఆపరేషన్ డి ఈ ఈ, ఏఈ ఈ లు పాల్గొన్నారు.

# నరసింగపాడు కాశీ విశ్వేశ్వరాలయంలో వైభవంగా ప్రదోష కాల పూజలు

**నకరికల్లు, జులై 14,**
**మనసులో మాట.**



నకరికల్లు మండలం, నరసింగపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రదోష కాల పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజాధికాలు నిర్వహించారు.

**విశేష అభిషేకాలు - అర్చనలు**

ప్రదోష కాలాన్ని పురస్కరించుకుని కాశీ విశ్వేశ్వరునికి నమక చమకాలతో, పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. అర్చకులు పవన్ కుమార్ శర్మ ప్రదోష పూజ ప్రాశిస్త్యాన్ని, దాని విశిష్టతను భక్తులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన శివభక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జీవి జన్మదిన వేడుకలు

**వినుకొండ -- జూలై 14,**
**(మనసులో మాట )**

వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో మొక్కలు నాటారు. అనంతరం జీవీ ఆంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, జీవీ ప్రజా సేవకు నిలువెత్తు రూపమని కొనియాడారు. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో, నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ వినుకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అపర భగీరథుడిగా, పేదల పెన్నిధిగా కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. పదవులకతీతంగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్య, సామాజిక రంగాల్లో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదన్నారు. ఎల్లవేళలా ప్రజా సేవలోనే తరిస్తూ, భిన్నమైన రాజకీయ వ్యక్తిత్వంతో ముందుకు సాగుతున్న మన ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు కి ఈ సందర్భంగా వారు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, గంగినేని ఆంజనేయులు, యార్డు వైస్ చైర్మన్ కాలింగి శ్రీనివాసరావు , నూజెండ్ల సొసైటీ అధ్యక్షులు బచ్చు అంజిరెడ్డి, నూజెండ్ల మండల పార్టీ అధ్యక్షులు గంగినేని బాబు, సోమేపల్లి బ్రహ్మయ్య, గంగినేని చంద్రశేఖర్, వినుకొండ టౌన్ పార్టీ అధ్యక్షులు బొంకూరు రోశయ్య,,కొమ్మ శ్రీనివాసరావు, యార్డు సెక్రటరీ కృష్ణ నాయక్,సూపర్వైజర్ రాఘవ,,రాష్ట్ర విశ్వబ్రహ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి,, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సిద్దవరపు ఫరీద్,, బికారి నాయక్, గన్నపుడి ఈశ్వరయ్య,, కొరపాటి ప్రసాదు, వార్డు నాయకులు లింగా రామయ్య, కొత్త రవి, ఏగేశ్వరరావు,, యేసు రత్నం, నంబుల పాపారావు, మక్కెన మహేష్, కొత్తపల్లి రవి,మార్కెట్ యార్డ్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.





# ఈ నెల 17న జిల్లాలో ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి పర్యటన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 14**
**మనసులో మాట**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డి ఆర్ సి మీటింగ్ లో జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈనెల 17న నరసరావుపేట కేంద్రంగా జరగనున్న భారీ రుణమేళా కార్యక్రమం, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ల సభ ఏర్పాట్లకు సంబందించి అధికారులతో సమీక్షించి కొన్ని సూచనలు ఇచ్చారు.

## తల్లి, పిల్లలు మృతి పట్ల ప్రభుత్వ చీఫ్ విప్ జీవి సంతాపం..



**వినుకొండ -జులై 14, (మనసులో మాట )**

వినుకొండ మండలం విటంరాజు పల్లి లో జరిగిన విషాద సంఘటనలో తల్లి నక్క భారతి, ఇద్దరు పిల్లలు మృతి చెందిన వార్త తెలిసి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నక్క భారతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఇటువంటి విషాదం ఎవరికి జరగకూడదని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## అసభ్య పదాజాలం తో సోషల్ మీడియా పోస్టులు

- పెద్దల సహకారముతో పెట్రేగుతున్న జూనియర్ నయిమ్
- లోతైన విచారణ చేయాలంటున్న ప్రజలు
- చట్టం తో శిక్షించాలంటున్న ప్రజలు

**జులై 14 (మనసులో మాట)**

వేటపాలెం మరియు చీరాల మండలం పరిధిలోని పోలీస్ స్టేషన్ నందు సోషల్ మీడియాలో జరుగుతున్న సభ్య సమాజం తలదించుకొనెల సోషల్ మీడియా వేదిక గా అసభ్య పదాజాలం వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజల్లో చర్చ నడుస్తోంది. అడ్డగొలుగా చట్టవ్యతిరేకమైన పనులతో అధికారులను లోబరుసుకొని అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ అడ్డగోలు వ్యక్తులు సమాజం తలదించుకొనేలా ప్రవర్తించటం ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోంది. మాజీ ప్రజా ప్రతినిధులను భూసి గా చూపెట్టి ప్రజా ప్రయోజనాలంటూ చట్టంలోని లొసుగులతో కింగ్ మేకర్ గా ఎదిగారు.



తదనంతరం సమాచార హక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకొని అక్రమార్జనకు అలవాటు పడి నగదు కొరకు దగ్గరుండి వాడ్ని నుంచి ప్రధాన అనుచరులను సైతం అడ్డగోలు దోపిడీ చేసి అందరికి దూరమయ్యారు. పరిచయస్థులందరికి నయిమ్ ని గుర్తు చేసేలా నిజస్వరూపం బయటపడింది. ప్రదానంగా చీరాల ఏరియా లో జూనియర్ నయిమ్ లా మంచి మాటున భారీ దోపిడీ చేస్తూ నయిమ్ ని మించి పోయిన సంఘటన లున్నాయి. వాటిలో ప్రదానంగా సమాచార హక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకొని పోలీస్ వ్యవస్థనే అడ్డదారిలో అక్రమార్జనకు పాల్పడి నగదు దోపిడీ కి అలవాటయ్యారు. అక్రమార్జన కొరకు సోషల్ మీడియా వేదికగా అసభ్య పదాజాలంతో పోస్టులు పెడుతూ పూర్తిగా దిగజారిపోయారు. దీని వెనుక పెద్దలు సహకారం ఉండటం తోనే అసభ్య పదా జాలం తో సోషల్ మీడియా పోస్టులు పెడుతున్నట్లు ప్రజలు చర్చించుకొంటున్నారు. లోతైన విచారణ చేసి వెనుకున్న పెద్దలతో పాటు జూనియర్ నయిమ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నీటివనరులసద్వినియోగంతోనేనియోజకవర్గ అభివృద్ధి ముడిపడి ఉంది ప్రత్తిపాటి

- ప్రధాన వాగుల ఆధునికీకరణ, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, చెక్ డ్యాముల నిర్మాణంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- వాగుల అభివృద్ధి, సాగు..తాగునీటి అవసరాల నిమిత్తం రూ.5కోట్ల ప్రత్యేక నిధులు అందిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.
- ప్రధాన పంట కాలువలపై డ్రాపుల నిర్మాణం.. షట్టర్ల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సాయం అందజేతకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల అంగీకరించారు.
- కొండవీడు పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా, నీటి అవసరాలు తీర్చేలా కొండలమధ్య నక్కవాగుపై నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరయ్యేలా చూస్తానని మంత్రి పెమ్మసాని భరోసా ఇచ్చారు.
- ఆర్.డబ్ల్యూ.ఎస్, ఎన్.ఎస్.పీ, డ్రైనేజ్ బోర్డు అధికారుల సమీక్షా సమావేశంలో ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 14 మనసులో మాట**

అందుబాటులో ఉన్న నీటి వనరుల సద్వినియోగంతోనే నియోజకవర్గ అభివృద్ధి ముడిపడి ఉందని, ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా, వర్షాభావ పరిస్థితుల్ని తట్టుకునేలా నీటి నిల్వల్ని అందుబాటులో ఉంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి ఆదేశించారు. మంగళవారం ఆయన తన నివాసంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, ఎన్.ఎస్.పీ, డ్రైనేజ్ బోర్డు సహా పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తాగు, సాగునీటి అవసరాలు తీర్చే పలు ప్రధాన వాగుల ఆధునికీకరణపై వారికి కీలక సూచనలు చేశారు.





**ముఖ్యమంత్రి చొరవతో వాగుల అభివృద్ధికి రూ.5 కోట్ల ప్రత్యేక నిధులు**

వాగుల అభివృద్ధి, ఎత్తిపోతల పథకాల నిర్వహణ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని, అందుకోసం 5 కోట్ల రూపాయల ప్రత్యేక నిధుల్ని మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు. సీఎం సూచించిన విధంగా ముందు త్వరగా పనులు ప్రారంభిస్తే, ఆ వెంటనే నిధులు మంజూరవుతాయన్నారు. నియోజకవర్గ తాగు, సాగునీటి అవసరాలకు సరిపడేలా ఎక్కడెక్కడ చెక్ డ్యామ్ ల నిర్మాణానికి అవకాశముందో పరిశీలించాలని, అన్ని వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. యడ్లపాడు మండలం తిమ్మాపురం, సొలస చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామాల సమీపంలోని కొండవీటి వాగు, నక్కవాగు, ఓగేరు వాగులపై నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ ల నిర్మాణ అంచనా వ్యయం పూర్తి వివరాలను ఒకటిరెండు రోజుల్లో తన ముందు ఉంచాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చెక్ డ్యామ్ లనిర్మాణానికి స్థానిక రోటరీ క్లబ్ నిర్వాహకులు రూ.కోటి ఆర్థిక సాయం అందించడానికి ముందుకొచ్చారని, అదేవిధంగా దాతలు, సంస్థల సహకారంతో ప్రజలకు మేలు జరిగేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రధాన పంట కాలువలపై తక్షణం నిర్మించాల్సిన 30 డ్రాపులు, షట్టర్ల నిర్మాణపనుల్ని వెంటనే ప్రారంభించాలని, అందుకు అవసరమైన నిధుల్ని త్వరలో మంజూరు చేయిస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**కొండవీటి చెక్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులు అందిస్తానన్న మంత్రి పెమ్మసాని**

పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా, పర్యాటకులు.. స్థానిక ప్రజల నీటి అవసరాలు తీర్చేలా కొండవీడు కొండల మధ్య నక్కవాగుపై నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ ప్రతిపాదనల్ని వెంటనే సిద్ధం చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణానికి అవసరమైన నిధుల్ని కేంద్రప్రభుత్వం నుంచి అందించేలా తాను చొరవ చూపుతానని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. అధికారులు ఈ చెక్ డ్యామ్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, సకాలంలో పూర్తిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మన్ననలు పొందాలని, భవిష్యత్ లో మరిన్ని నిధుల సాధనకు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

ప్రధాన డ్రెన్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ, నిర్ణీత సమయంలోగా అన్ని నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డ్రైనేజ్ ల నిర్మాణంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించే గుత్తేదారులపై అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సమీక్షా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, డ్రైనేజీ బోర్డు చీరాల జేఈ అంజి బాబు, సుబ్బి రామిరెడ్డి, యన్.ఎస్పీ. కెనాల్ ఏయి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ నియోజకవర్గంలో ఘనంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు

- ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి
- వినుకొండలో రోగులకు పండ్లు పంపిణీ అన్నదాన కార్యక్రమాలు
- అంగులూరులో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన కార్యకర్తలు





**వినుకొండ జూలై 14, (మనసులో మాట )** రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వినుకొండ నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూజిండ్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ మరియు గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి లో సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి శుక్లాల భారీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి జీవీ ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జ్యోతి ప్రజలను చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నూజెండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, డి ఎల్ డి ఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, గంగినేని ఆంజనేయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్, నాగశ్రీను రాయల్, శివశక్తి మేనేజర్ ఫణి నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

**వినుకొండ పట్టణంలో సేవా కార్యక్రమాలు**

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ.ఆంజనేయులు జన్మదినోత్సవం సందర్భంగా వినుకొండ పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మరియు పురపాలక సంఘం కాంప్లెక్స్ వద్ద భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీగా అన్నదానం మరియు అల్పాహార పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జి వి రమణ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పి. సైదారావు ,మాజీ కౌన్సిలర్ పివి సురేష్ బాబు, బూదాల సాగర్ బాబు , జానీ భాష, దాసరి కోటేశ్వరరావు ,షేక్ అక్బర్ బాషా, షేక్ జానీ,షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

**అంగులూరు గ్రామంలో మొక్కలు నాటిన టిడిపి శ్రేణులు**

వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలను ఈపూర్ మండలం అంగలూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామాల్లోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కార్యకర్తలు చేపట్టారు. తమ నాయకుడి పుట్టినరోజు మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ వై.వీ.యల్ నాయుడు



**జూలై 14కంచికచర్ల(మనసులోమాట)** నందిగామ రూరల్ సీఐ కంచికచర్ల గ్రామంలోని దీక్ష కళాశాలలో నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు సీఐ వై వి ఎల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మరియు అధ్యాపకులకు వివిధ రకాల సైబర్ నేరాలు, సాధారణ ఆన్‌లైన్ మోసాలు, అలాగే డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు అదనంగా, ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేసి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ అవగాహనను విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో కూడా పంచుకొని, వారిని కూడా సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండేలా చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారికి కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ వై.వి.ఎల్ నాయుడు పేర్కొన్నారు.

# రొంపిచర్లలో బీఎస్పీ శ్రేణుల సమరశంఖం

- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షుడు బండెల గౌతమ్ కుమార్ పర్యటన విజయవంతం
- సంతగుడిపాడు గ్రామంలో బీఎస్పీ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకత్వం.



**నరసరావుపేట, జూలై 14 (మనసులో మాట)::** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో బుధవారం బీఎస్పీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. బీఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రొంపిచర్ల మండల అధ్యక్షులు నందిగం చక్రవర్తి నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బండెల గౌతమ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ నేరెళ్ల రాజు, రాష్ట్ర కోశాధికారి తెనాలి ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. గ్రామ సరిహద్దుకు చేరుకున్న రాష్ట్ర నాయకత్వానికి పార్టీ శ్రేణులు, స్థానిక బహుజన యువత ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బండెల గౌతమ్ కుమార్ పార్టీ నీలి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ సాధికారత, రాజ్యాధికార లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటడమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బహుజనుల హక్కుల సాధన కేవలం రాజకీయ అధికారంతోనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంతగుడిపాడు గ్రామ ప్రజలు, బీఎస్పీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పశుసంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు శిక్షణా కార్యక్రమం



**పెదనందిపాడు జూలై 14 (మనసులో మాట)** కాకుమాను మండలం రేటూరుగ్రామ పంచాయతీలో, ATMA (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ), BTT పొన్నూరు మరియు పశుసంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. గుంటూరు జిల్లాలో 'పశుగ్రాస వారోత్సవాల' ముగింపు కార్యక్రమాల్లో భాగంగా జరిగిన ఈ సమావేశానికి పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.వి.వి. సత్యనారాయణ, ATMA జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, ATMA అసిస్టెంట్ డైరెక్టర్ జి. వెంకటేశ్వరరావు, పొన్నూరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామకోటేశ్వరి మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది హాజరయ్యారు. శిక్షణ అనంతరం పాల ఉత్పత్తిదారులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. పశుగ్రాస నిర్వహణ మరియు పాల ఉత్పత్తిలో పచ్చి గడ్డి ప్రాముఖ్యతపై ఈ శిక్షణ జరిగింది. ఎల్‌నినో (ElNino) ప్రభావం, కరువును తట్టుకునే పశుగ్రాస రకాలను సాగు చేయడం, పశువులకు తగినంత పచ్చి మరియు ఎండు గడ్డిని అందించడం ద్వారా పాల ఉత్పత్తి పరిమాణం మరియు నాణ్యతను ఎలా కాపాడుకోవాలో జాయింట్ డైరెక్టర్ రైతులకు వివరించారు. పశుగ్రాస నిర్వహణ మరియు పశువుల ఆరోగ్యంపై నిపుణులతో జరిగిన చర్చలో పాల ఉత్పత్తిదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఖరీఫ్ సీజన్ 2026 పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రమణ్యం



**పెదనందిపాడు, జూలై 14 (మనసులో మాట)**

పెదనందిపాడు మండలంలోని రావిపాడు మరియు గోగులమూడి గ్రామాలలో ఖరీఫ్ సీజన్ 2026 సంవత్సరానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి ఐసుబ్రమణ్యంమాట్లాడుతూ..ప్రత్తి పంటలకు పంటల భీమా చేయించుకోటానికి ఈనెల 15వ తారీకు ఆఖరి తేదీ అని మరియు 1900 రూపాయలు ప్రీమియం చెల్లించవలెనని తెలిపినారు.ప్రత్తికి ఇన్సూరెన్స్ అమౌంట్ 95000 వరకు పంటల భీమా వర్తిస్తుందని అలాగే పండు మిరప పైరుకి ఎకరానికి 2700 ప్రీమియం చెల్లించిన యెడల 90 వేల రూపాయలు అలాగే వరి పైరుకి 800 ప్రీమియం చెల్లిస్తే 40 వేల రూపాయల వరకు పంటల భీమా వస్తుందని తెలిపినారు.వరి పైరు కి ఆగస్టు 15 వరకు ప్రీమియం చెల్లించుకోవచ్చునని తెలిపినారు.ఈ వర్షాభావ పరిస్థితుల్లో పంటల భీమా చేసుకొనటం వలన రైతులకు ఆర్థికంగా వెసులుబాటు ఉంటుందని తెలిపినారు. అలాగే ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారానే యూరియా మరియు డిఏపి పంపిణీ జరుగుతుందని తెలిపినారు.ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు లేనందువలన ఆరుతడి పంటలు ఐన అపరాలు సాగు చేయాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది Enosh మరియు చంద్రశేఖర్ మరియు ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నార

## ఇంటర్మీడియట్ ఎమ్.పి.సి విద్యార్థులకు

### మ్యాథమెటిక్స్ బుక్స్ బహుకరించిన టి.హనుమంతరావు



**పెదనందిపాడు జూలై 14 (మనసులో మాట)**

పెదనందిపాడు పి.ఎ.ఎస్ కళాశాలలో సీనియర్ ఇంటర్మీడియట్ ఎమ్.పి.సి చదువుతున్న విద్యార్థులకు మ్యాథమెటిక్స్ బుక్స్ ను బహుకరించిన హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ టి.హనుమంతరావు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడెమీ తరుపున మ్యాథమెటిక్స్ బుక్స్ మరియు మెంటల్ ఎబిలిటీ బుక్స్ రైటర్ గా వ్యవహరించుచున్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వీరరాఘవయ్య గారు మాట్లాడుతూ ఎమ్.పి.సి విద్యార్థులకు కళాశాలలో మంచి నిష్ణాతులైన సీనియర్ ఫాకల్టీ మెంబెర్స్ అందుబాటులో ఉన్నారని, విద్యార్థిని విద్యార్థులు చక్కగా కళాశాలకు హాజరై మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించినారు. డా. పాతూరి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు స్టాఫ్ మెంబెర్స్ ద్వారా తమకు ఏ విధమైన సబ్జెక్టు పరమైన సందేహాలు ఉన్నను వాటిని నివృత్తి చేసుకొనవలెనని సూచించినారు. ఈ సందర్భముగా హనుమంతరావుమాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి ఆసక్తి కల విద్యార్థులకు పోటీ పరీక్షలకు తగిన శిక్షణ ఇస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో మాథమాటిక్స్ డిపార్ట్మెంట్ నుండి శ్రీమతి పి. గ్రేస్ విక్టోరియా పాల్గొన్నారు.

## ఇరువురు చిన్నారులతో సహా తల్లి అనుమానస్పద మృతి

- ఆత్మహత్యగా ప్రచారం
- సూసైడ్ పత్రం లభ్యం
- వరకట్న వేధింపులకు పాల్పడి హత్య చేశారంటూ మృతురాలి బంధు వర్గం ఆరోపణ



**వినుకొండ -- జూలై 14, (మనసులో మాట )**

ఇరువురు చిన్నారులతో సహా తల్లి అనుమానాస్పదంగా మృతి చెందిన హృదయ విధారకర సంఘటన పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని విఠం రాజు పల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. మంగళవారం తెల్లవారిన తర్వాత ఈ దుర్ఘటన వార్త విని గ్రామం ఉలిక్కిపడింది. తీవ్ర విషాదకరమైన ఈ సంఘటనలో గ్రామానికి చెందిన నక్క భారతి(28) తోపాటు ఆమె ఇరువురు పిల్లలు నక్క హేమంత్ నాగిరెడ్డి(5), నక్క తేజేశ్వర్ రెడ్డి (3)లు ముగ్గురు అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నారు. సమాచారం అందుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు సారథ్యంలో వినుకొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని,ప్రాథమిక విచారణ నిర్వహించారు. సంఘటన ప్రాంతంలో తన మృతికి ఎవరు కూడా కారకులు కాదంటూ మృతురాలు భారతి రాసినట్టుగా పేర్కొన్న సూసైడ్ నోటును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిని బట్టి తన ఇద్దరు పిల్లలను తనే చంపి తాను స్వయంగా ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ప్రాథమిక సమాచారంగా తెలుస్తుంది. అయితే మృతురాలి బంధువులు ఈ సంఘటనను వరకట్న వేధింపుల హత్యగా ఆరోపించారు. మృతురాలి మేనమామ నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన నక్క నాగిరెడ్డి కథనం మేరకు భారతికి తల్లిదండ్రులు లేకపోవడంతో ఆమె నాగిరెడ్డి సంరక్షణలో పెరిగిందని, 2019 సంవత్సరం నవంబర్ నెలలో వినుకొండ మండలం విటమిరాజు పల్లి కి చెందిన నక్క సునీల్ రెడ్డితో వివాహం జరిగినట్లు తెలిపారు. వివాహం జరిగినప్పటి నుంచి అదనపు కట్నం కోసం భర్త నక్క సునీల్ రెడ్డి అత్తమామలు నక్క సరస్వతి నక్క వీరాంజనేయరెడ్డిలు వేధింపులకు గురి చేస్తున్నారని భారతి పలుమార్లు మేనమామ నాగిరెడ్డికి చెప్పుకొని ఆందోళన వ్యక్తం చేసినట్లు నాగిరెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి 11 గంటల సమయంలో సునీల్ రెడ్డి ఫోన్ చేసి భారతి ఇంటి తలుపు తీయడం లేదని ఇంట్లో అరుపులు వినిపిస్తున్నాయని తనకు సమాచారం ఇచ్చాడని నాగిరెడ్డి పేర్కొన్నారు. దీంతో తాను కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి వెళ్లి చూడగా భారతి ఉరివేసుకొని ఉండగా ఇద్దరు చిన్నారులు మంచంపై మృతదేహాలుగా కనిపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి వరకట్న వేధింపులతొ కూడిన హత్య సంఘటనగా నాగిరెడ్డి ఆరోపించారు. కేసు నమోదు చేసి భర్త అత్తమామలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నక్క నాగిరెడ్డి డిమాండ్ చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మృతురాలి మేనమామ నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సంఘటనపై సమగ్ర విచారణ చేపడతామని అన్నారు. వినుకొండ మండల తహసిల్దార్ సురేష్ నాయక్ సిబ్బందితో కలిసి సేవ పంచనామా నిర్వహించగా, మృతదేహానికి పంచనామా నిర్వహించగా, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వినుకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గుండ్లపల్లిలో 'పొలం పిలుస్తోంది'.. రసాయనిక ఎరువులు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి!

**నకరికల్లు, జూలై 14,**

ఖరీఫ్ సాగులో రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాలని నకరికల్లు మండల వ్యవసాయ అధికారి (ఏఓ) కె. దేవదాసు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్2026కు గాను "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్లో సాగు చేయాల్సిన మెలకువలపై అవగాహన కల్పించారు.

**పచ్చిరొట్ట ఎరువులతో భూసార పరిరక్షణ**

నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పచ్చిరొట్ట ఎరువుల సాగు ఎంతో దోహదపడుతుందని ఏఓ దేవదాసు వివరించారు. వీటి సాగు వల్ల భూమికి అవసరమైన నత్రజని సహజసిద్ధంగా అందుతుందని, తద్వారా రసాయనిక ఎరువుల ఖర్చు తగ్గుతుందని రైతులకు సవివరంగా తెలియజేశారు.

**చిరుధాన్యాలు, అపరాల సాగు వైపు అడుగులు**

రైతులు కేవలం ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా, అధిక లాభాలనిచ్చే అపరాలు (పప్పుధాన్యాలు), ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే చిరుధాన్యాల (సిరిధాన్యాలు) సాగు వైపు మొగ్గు చూపాలని ఆయన సూచించారు. వీటి వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. ఐపామ్స్ (iAPAIMS 2.0) యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ఇకపై యూరియా, డీఏపీ వంటి రసాయనిక ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరగడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన iAPAIMS 2.0 యాప్ వినియోగంపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. దీని ద్వారా ఎరువుల లభ్యత, పంపిణీ సులువవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు పిఎసిఎస్ డైరెక్టర్ కరాలపాటి వల్లి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు (వీఏఏ) యు. ప్రియదర్శినితో పాటు గ్రామ రైతులు, రైతు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కామ్రేడ్ పులుపుల శివయ్య జీవితం స్ఫూర్తిదాయకం





**వినుకొండ జూలై 14,, (మనసులో మాట )**
మార్క్సిజం తత్వవేత్త వినుకొండ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పులుకుల వెంకట శివయ్య 50వ వర్ధంతి వేడుకలు వినుకొండ పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కామ్రేడ్ శివయ్య గారి స్థూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో కూడి ఘనంగా నివాళులర్పించారు. అమర వీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఐ ఆఫీసులో భూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది పీ జే లూకా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ పీడి తుల హక్కుల కోసం నిరంతరం పాటుపడుతూ, యువజన కార్మిక ఉద్యమాలు నిర్మించడానికి, రాష్ట్రంలో కమ్యూనిజం వ్యాప్తి చెందడానికి తన జీవితకాలం పాటుపడిన మహోన్నత వ్యక్తిగా పులుపుల శివయ్య చరిత్రలో నిలుస్తారు అన్నారు. శాసనసభ్యుడుగా రెండు పర్యాయాలు వినుకొండ నుండి గెలుపొందిన శివయ్య ప్రజల కోసం తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏనాడు ప్రాకులాడని వ్యక్తి గా సాదా జీవితం గడిపిన ఘనుడు శివయ్య అన్నారు. విశాఖ ఉక్కు కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి అని వారు కొనియాడారు. ప్రజల ప్రయోజనం తప్ప వ్యక్తిగత ప్రయోజనాలను ఏనాడు ఆశించని నాయకుడిగా శివయ్య రాజకీయ చరిత్రలో ధ్రువతారగా నిలిచాడు అన్నారు. సభలో సిపిఐ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సంద్రపాటి సైదా మాట్లాడుతూ తనను నమ్ముకున్న ప్రజల కోసం తన వ్యక్తిగత కుటుంబాన్ని త్యాగం చేసిన పులుపుల శివయ్య జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. శివయ్య గారి స్ఫూర్తితో వినుకొండ పట్టణంలో పఠాన్ కాసింఖాన్, జహీరుద్దీన్ ఖాన్, వీరిశెట్టి సీతయ్య, యార్లగడ్డ శేషయ్య,లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమసమాజ కోసం, అనగారిన పేద వర్గాల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉలవలపూడి రాము,పఠాన్ లాల్ ఖాన్, మహంకాళి సుబ్బారావు, రాయబారం వందనం, కొప్పెరపు మల్లికార్జున, ఏ. పవన్ కుమార్ ఊట్ల రామారావు షేక్ మస్తాన్,జల్లి వెంకటేశ్వర్లు,,కే రాజు,నక్క శ్రీదేవి,సుబేదార్ యూనిస్,, తదితరులు పాల్గొన్నారు.

# 'యు' ఆకారం వద్దు.. నేరుగానే నిర్మించాలి

- **రైల్వే గేట్ నెం. 41 వద్ద 'స్ట్రెయిట్ అలైన్‌మెంట్' కోరుతూ ఎంపీకి వినతి**
- **కంకణాలపల్లి రైతులు, విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలి**
- **నిర్మాణానికి ముందు గ్రామసభ నిర్వహించాలని సిపిఎం డిమాండ్**



**నరసరావుపేట, జూలై 14 (మనసులో మాట)::**
సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామ పరిధిలోని రైల్వే గేట్ నెం.41 వద్ద ప్రతిపాదించిన రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) డిజైన్ మార్చాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపాదిత బ్రిడ్జిని యుఆకారంలో కాకుండా, ప్రస్తుతం ఉన్న ప్రధాన రహదారి మీదుగానే నేరుగా (స్ట్రెయిట్ అలైన్ మెంట్) నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను కంకణాలపల్లి గ్రామ ప్రజలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెంద్యాల మహేష్ మాట్లాడుతూ అధికారులు ప్రతిపాదించిన యుఆకారపు అండర్ బ్రిడ్జి వల్ల గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గ్రామ ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయమేనని, యుఆకార మార్గం వల్ల పంటలను మార్కెట్లు, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులకు తరలించేందుకు, చివరకు పొలానికి వెళ్లాలన్నా అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. దీనివల్ల రైతులపై రవాణా వ్యయం, ఇంధన ఖర్చుతో పాటు సమయ భారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారిని వినియోగిస్తున్నారని, తాజా డిజైన్ వల్ల వారి ప్రయాణ దూరం కూడా పెరుగుతుందన్నారు. వర్షాకాలంలో అండర్ పాస్‌లో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉండటంతో రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉందని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు ఆలస్యంగా చేరుకునే పరిస్థితి తలెత్తుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ప్రతిపాదనలు రూపొందించకూడదని, నిర్మాణ పనులు చేపట్టే ముందు తక్షణమే గ్రామసభ లేదా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతులు, విద్యార్థులు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాంకేతికంగా అనుకూలమైన డిజైన్‌ను అమలు చేయడంతో పాటు, వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా శాశ్వత డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే గేట్ నెం.41 వద్ద ప్రతిపాదించిన అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని ప్రధాన రహదారిపైనే నేరుగా నిర్మించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాలపల్లి గ్రామానికి చెందిన మహిళలు, రైతులు సహా 300 మందికి పైగా గ్రామస్థులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు



**దుర్గి జూలై 14 ( మనసులో మాట)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలోకి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, దుర్గి మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి, హారతి ఇచ్చి, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రవి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని ప్రతి జనసైనికుడు కోరుకుంటున్నాడని అన్నారు. ఆయన ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రజలు, జనసేన శ్రేణులు ఆందోళన చెందుతున్నప్పటికీ, ఆయన త్వరలోనే ఆరోగ్యంగా తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ గారికి ఆంజనేయస్వామి ఆశీస్సులు లభించి, ఆయు రారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజలకు సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ టీడీపీ నేత గింజుపల్లి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**పెదనందిపాడు,జూలై 14 (మనసులో మాట)**
ప్రత్తిపాడు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బుర్ల రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జన్మదిన కేక్ కట్ చేసి వెంకటేశ్వరావుకి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, రైతుల సంక్షేమానికి వెంకటేశ్వరావు గారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ఎప్పుడూ ముందుండి పోరాడే నాయకుడిగా ఆయన పేరుగాంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహు కేతు పూజలకు పోటెత్తిన భక్తులు



**పెదకాకాని, జూలై 14. మనసులో మాట:** పెదకాకాని శివాలయంలో అమావాస్య మంగళవారము సందర్భంగా ఆలయంలో రాహు కేతు పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. తెల్లవారుజాము గం.5 నుండి నుంచి మధ్యాహ్నం రాహుకాలం 3:00 వరకు 1061 టికెట్లు భక్తులకు విక్రయించినట్లు ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలా కుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు. రాహు కేతు పూజల ద్వారా రూ. 5,30,500/లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ పూర్ణచంద్రరావు తెలిపారు.

## జుజ్జూరులో ఉజ్వల వెలుగ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసిన విప్ తంగిరాల సౌమ్య



**నందిగామ జులై 14 (మనసులో మాట)** వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో మంగళవారం నాడు ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 40 మంది అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక భారం తగ్గించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ఉజ్వల పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గ్రామీణ మహిళలు పొగరహిత వంటగదులతో ఆరోగ్యకరమైన జీవనం సాగించేలా ఉజ్వల పథకం ఎంతో దోహదపడుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర సర్వే గడువు పెంపు: మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు



**చిలకలూరిపేట జూలై 14 మనసులో మాట** భారత ఎన్నికల సంఘం ఓటర్ల సమగ్ర సర్వే గడువును మరో 10 రోజులు, అనగా ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలో అనివార్య కారణాల వల్ల ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు తమ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ కు అందజేయడం ద్వారా, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి మ్యాపింగ్ చేయడానికి వీలుంటుందని ఆయన వివరించారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే, ఆ ఫారంలోనే ముద్రించి ఉన్న బీఎల్ఓ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చని, వారు తగిన సహాయం చేస్తారని సూచించారు. ఇంకా ఎవరైనా ఫారాలు సమర్పించని వారు వెంటనే ఈ అదనపు గడువును ఉపయోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని కమిషనర్ శ్రీహరి బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నరసరావుపేటలో భారీ రుణమేళా - విచ్చేస్తున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు!

- రూ.2,500 కోట్ల రుణాల పంపిణీకి సర్వం సిద్ధం
- ఏర్పాట్లను ముమ్మరం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ కృతిక శుక్లా
- నియోజకవర్గ ప్రతిష్ఠగా తీసుకుని విజయవంతం చేస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ




**నరసరావుపేట, జూలై 14** ఈ నెల 17న పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిసారిగా అత్యంత భారీగా నిర్వహించనున్న "క్రెడిట్ అవుట్ రీచ్" (రుణమేళా) కార్యక్రమానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయడం కోసం మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మరియు పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిసారిగా ఇంతటి భారీ రుణమేళా కార్యక్రమాన్ని పల్నాడు జిల్లాలో నిర్వహించుకోవడం మన అదృష్టమని పేర్కొన్నారు. ఈ సభకు సుమారు 30,000 మంది లబ్ధిదారులు హాజరవుతున్నారని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల రాకపోకల కోసం సుమారు 500 బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలోనే రూ.2,500 కోట్ల రుణాలను పీఎంఎఫ్ఎంఈ, పీఎం◌జేపీ, ముద్ర, ఎంఎస్ఎంఈ, వ్యవసాయం, విద్య, కిసాన్ క్రెడిట్ కార్డు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు బ్యాంకుల సీఎస్ఆర్ కార్యక్రమాల అనుమతి పత్రాలను కూడా ఇదే వేదికపై అందజేస్తామన్నారు. వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో పరిశ్రమలు, వ్యవసాయం, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఈ రుణమేళా ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే సమయంలో పెండింగ్ లోన్లను త్వరగా మంజూరు చేయాలని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు అధికారులను కోరారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో జరుగుతున్నందున, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుపై ప్రత్యేక బాధ్యత ఉందని అధికారులు పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రముఖులు వస్తున్న ఈ కార్యక్రమం మన నియోజకవర్గ ప్రతిష్ఠకు సంబంధించినదని స్పష్టం చేశారు. అందువల్ల కోడెల శివప్రసాద్ స్టేడియంలోని సభా ప్రాంగణ ఏర్పాట్లను, ఇస్సపాలెంలో హెలిపాడ్ ఏర్పాట్లను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. సభకు వచ్చే లబ్ధిదారులకు తాగునీరు, షామియానాలు, వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఎలాంటి లోటు లేకుండా చూస్తామని, ప్రతి శాఖతో సమన్వయం చేసుకుని ఈ పర్యటనను ఘనంగా విజయవంతం చేస్తామని ఆయన నొక్కి చెప్పారు. ఉన్నత స్థాయి సమీక్ష అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే అరవింద బాబు, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి సభా స్థలమైన కోడెల శివప్రసాద్ స్టేడియాన్ని, ఇస్సపాలెంలోని హెలిపాడ్ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్పీ ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట), భాష్యం ప్రవీణ్ (పెదకూరపాడు), జూలకంటి బ్రహ్మారెడ్డి (మాచెర్ల), కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), యరపతినేని శ్రీనివాసరావు (గురజాల)లతో పాటు జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోడరన్ పెంటాథ్లాన్ అథ్లెటిక్స్ లో జాతీయస్థాయిలో పాల్గొంటున్న నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి




**వినుకొండ-- జూలై 14, (మనసులో మాట)** ఈనెల 11,12వ తేదీలలో ఏలూరు జిల్లాలోని అల్లూరి సీతారామ స్టేడియంలో రాష్ట్రస్థాయి జరిగిన మోడరన్ పెంటన్ అథ్లెటిక్స్ పోటీల లో వినుకొండ పట్టణంలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి పి. ప్రేమ్ కుమార్ (9 వ తరగతి) లేజర్ షూటింగ్ రన్ అండర్15 విభాగంలో 2 కిలోమీటర్ల పరుగు పందెం పోటీలలో బంగారు పతకం సాధించా డని ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆర్సి తెలిపారు. అదే విధంగా రిలే విభాగంలో ఈ సంతోష్ కుమార్ సిల్వర్ మెడల్,. పి. సంతోష్ కుమార్(9వ తరగతి) లేజర్ షూటింగ్ రన్ లోనాల్గవ స్థానంలోనిలిచాడన్నారు అలాగే. డి. ఈశ్వర్ సాయి అండర్17 విభాగంలో లేజర్ షూటింగ్ రన్ 3 కిలో మీటర్లు పరుగు పందెం పోటీలో.. 04వ స్థానంలో ను,. ఏ. వెంకటరెడ్డి లేజర్ షూటింగ్ రన్ 3 కిలో మీటర్లు లో 05వ స్థానం సాధించిన్నట్లు ఆమె తెలిపారు . వచ్చే నెలలో ఒడిస్సాలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పి. ప్రేమ్ కుమార్ పాల్గొంటాడని ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆర్సీ తెలిపారు. ఈ సందర్భంగా సుపీరియర్ సిస్టర్. సిసిలి, సిస్టర్ రోజ్ మేరి, సిస్టల్ బెనడిక్ట.... పోటీల్లో ఎంపికైనా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ కోచ్ డి.అశోక్, పి.ఈ.టి.లు వి. వెంకటేష్ మరియు బి. జ్యోతి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఈనెల 31న ఆశా వర్కర్ల 'పని బంద్'.. పల్నాడు కలెక్టరేట్ ముట్టడికి సిఐటియు పిలుపు

- రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి
- కోటప్పకొండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేసిన యూనియన్ నాయకులు



**నరసరావుపేట, జూలై 14 (మనసులో మాట)::**
ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు ప్రభుత్వ సెలవు దినాలన్నింటినీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31వ తేదీన ఆశా వర్కర్లందరూ 'పని బంద్' (సమ్మె) చేయనున్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ (CITU) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆ రోజు ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు యూనియన్ ప్రకటించింది. ఈ పోరాట ఉధృతిలో భాగంగా శనివారం కోటప్పకొండ పి.హెచ్.సి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్‌కు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.శివకుమారి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు వేతనాలు పెరిగి ఏడేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకు ఒకసారి కనీస వేతనాలను సవరిస్తూ చట్టం చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ ఊసే ఎత్తకపోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు జరుగుతున్న ఈ అన్యాయానికి వ్యతిరేకంగా తిరగబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనీస వేతనాల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ఆశా వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 31వ తేదీ ఉదయం 10 గంటలకల్లా నరసరావుపేట లోని కలెక్టరేట్ కార్యాలయం వద్దకు ఆశా వర్కర్లందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు గోవిందమ్మ, సుగుణమ్మ, సిఐటియు మండల కన్వీనర్ సిలార్ మసూద్‌లతో పాటు రాహేల్, రాజ్యలక్ష్మి, అనిలా మేరి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రైతులకు పంటకు భద్రత, రైతుకు భరోసా, పంటల భీమా పై అవగాహన సదస్సు

**పెదకాకాని, జూన్ 14 మనసులో మాట:**
మండల కేంద్రమైన పెదకాకాని గ్రామంలో పొలం పిలుస్తోందిలో భాగంగా గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం. మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రైతులకు శిక్షణ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం, గుంటూరు,సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మనోజ్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ఖరీఫ్ 2026 లో రైతులు వేసిన పంటలన్నిటికీ క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు . ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉండటం వలన ప్రతి రైతు తప్పనిసరిగా మీరు సాగు చేయు పంటలను క్రాప్ ఇన్సూరెన్స్ (ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా) చేయించుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువు, తుఫానులు వంటి కారణాలతో పంట నష్టం జరిగితే రైతుకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు పంట బీమా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. దీనిలో భాగంగా ప్రత్తి సాగు చేయు రైతులందరూ ఎకరానికి 1900 రూపాయలు ప్రీమియం జూలై 15వ తేదీ లోపు, అలానే మిరప ఎకరానికి 2700 ప్రీమియం జూలై 31వ తేదీ లోపు మినుము ఎకరానికి 200 ప్రీమియం జూలై 31 వ తారీకు లోపు మరీ ముఖ్యంగా వరి పంటకు ఎకరానికి 850 రూపాయల చొప్పున ఆగస్టు 15వ తారీకు లోపు ప్రీమియం రైతులు కట్టుకోవాల్సిందిగా తెలిపారు. అలానే ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పై కూడా శిక్షణ ఇచ్చినారు. జిల్లా వనరుల కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ మనోజ్ వరి లో అధిక దిగుబడులకు సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. అనగా వరిలో పోషక యాజమాన్యం, విత్తనాల గుర్రుతో నేరుగా విత్తే పద్ధతి, మరియు పురుగులు తెగుళ్ల యాజమాన్యం గురించి తెలిపారు. వరిలో ఎల్నినో ప్రభావం ఉన్నది కనుక స్వల్పకాలిక రకాలను విత్తుకోవాలని తెలిపారు .అలానే తరచుగా నష్టాన్ని కలగజేసే ముఖ్యమైన పురుగులను తెగుళ్లను తట్టుకునే రకాలను సాగు చేయాలని, రైతులందరూ తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసిన తర్వాతనే నాటుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి కే రమణకుమార్ మాట్లాడుతూ కౌలు చేయు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రైతులు పంటల భీమా గురించి అధికారులను కొన్ని ప్రశ్నలు వేసి జవాబులు తెలుసుకున్నారు. ఈ సస్యరక్షణ శిక్షణలో పాల్గొన్న రైతులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమంలో రైతులు పెండ్యాల శ్రీకాంత్, తోట నారయ్య, బోయపాటి రమేష్ తదితరులు మరియు పెదకాకాని మండల వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నరసరావుపేటలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి: వైదన వెంకట్



- పైప్‌లైన్ లీకేజీల పేరుతో తరచూ నీటి నిలిపివేతపై ఆగ్రహం
- కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన
- మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**నరసరావుపేట, జూలై 14 (మనసులో మాట)::**
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో ఎదురవుతున్న తాగునీటి సమస్యకు మున్సిపల్ అధికారులు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వైదన వెంకట్ డిమాండ్ చేశారు. పట్టణంలో నెలకొన్న తాగునీటి ఇబ్బందులపై ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైదన వెంకట్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిన నరసరావుపేటలో తరచూ తాగునీటి సమస్య తలెత్తడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో వాటర్ పైప్‌లైన్లు పదే పదే లీకేజీలకు గురవుతున్నాయని, లీకేజీల నెపంతో నెలలో కనీసం రెండు సార్లయినా నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేస్తున్నారని మండిపడ్డారు. పైప్‌లైన్ల లీకేజీల కారణంగా మురుగునీరు తాగునీటిలో కలిసి సరఫరా అవుతోందని, ఈ కలుషిత నీటిని తాగడం వల్ల పట్టణ ప్రజలు డయేరియా, ఇతర సీజనల్ వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాటర్ ప్లాంట్లను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ఇదే అదునుగా భావించి కొన్ని వాటర్ ప్లాంట్ల యాజమాన్యాలు నీటి క్యాన్ల ధరలను ఇష్టారాజ్యంగా పెంచి సామాన్యులను దోచుకుంటున్నారని విమర్శించారు. అంతేకాకుండా, సదరు ప్లాంట్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, కెమికల్స్ ఎక్కువగా వాడుతుండటం వల్ల ప్రజల ఆరోగ్యం మరింత క్షీణిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి పాతబడిన పైప్‌లైన్ల స్థానంలో నూతనంగా శాశ్వత పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, శుద్ధి చేసిన సురక్షితమైన తాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేయాలని వైదన వెంకట్ ప్రభుత్వానికి, స్థానిక యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

# నీరో చక్రవర్తిలా వ్యవహరించకండి సోనమ్ వాంగ్చుక్ దీక్షను విరమింప చేయండి



- సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్

**చిలకలూరిపేట జూలై 14 మనసులో మాట**
రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లుగా, గత 17 రోజులుగా సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టనట్లుగా వ్యవహరించడం సరికాదు అని సామాజికవేత్త,అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీలు, ఒక లీటరు పెట్రోల్ ₹. 35/లకు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంకు నుంచి నల్లధనాన్ని వెనక్కి తెప్పించడం, ఒక్కొక్క అకౌంట్లో 15 లక్షల నగదు, డాలర్ తో పోల్చినప్పుడు రూపాయి విలువ పడిపోకుండా చూడడం లాంటి హామీలను నెరవేర్చాలని కాక్రోచ్ జనతా పార్టీ సభ్యులు రోడ్డు ఎక్కలేదని ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని మాత్రమే కోరుకుంటున్నారని, ఆ రకంగా కోరుకోవడం రాజ్యాంగబద్ధమైనదే గాని, దేశద్రోహానికి పాల్పడినట్లు కాదు అనే విషయాన్ని గుర్తించాలని కోరారు. 23 లక్షల విద్యార్థుల భవితవ్యాన్ని ప్రభావితం చేసే నీట్ పరీక్షల నిర్వహణలో వైఫల్యం చెందుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తప్పించాలని భాను ప్రసాద్ కోరారు.